సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శనివారం 13 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 257

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.


## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కీ

### యువతరం నిరసనలతో దిగివచ్చిన ప్రభుత్వం, సైన్యం ప్రమాణ స్వీకారం చేసిన సుశీల కర్కి



న్యూఢిల్లీ,సెప్టెంబర్12(సాక్ష్యం): నేపాల్‌లో రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడింది. నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ సారిథిగా మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి ప్రమాణం స్వీకారం చేశారు. శుక్రవారం రాత్రి అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ప్రమాణం చేయించారు. నేపాల్ మాజీ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన కర్కి, నేపాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రికార్డ్ సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమాం నేపాల్ రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం రాత్రి 9:30 గంటలకు జరిగింది. కొద్దిమంది మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వెంటనే కేబినెట్ సమావేశాన్ని

మిగతా 3 లో..

## సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

### రీల్స్, తదితర కార్యకలాపాల నిషేధం

న్యూఢిల్లీ,సెప్టెంబర్12(సాక్ష్యం): సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం

2 లో

## కర్నాటకలో మళ్లీ కులగణన

- సామాజిక అసమానతలు గుర్తించేందుకు సర్వే
- కర్నాటక సిఎం సిద్ధరామయ్య స్పష్టీకరణ

బెంగళూరు,సెప్టెంబర్12(సాక్ష్యం): రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిన నివేదికను అంగీకరించబోమని.. సెప్టెంబరు 22 నుంచి

2 లో

## కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

హైదరాబాద్,సెప్టెంబర్12(సాక్ష్యం): కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన

2 లో

## ఈ నెల 15 నుంచి కాలేజీలు బంద్

- ప్రైవేట్ కాలేజీలు సంచలన నిర్ణయం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై నిరసన
- 10వేల కోట్ల బకాయిలు రావాలని ఆవేదన

హైదరాబాద్,సెప్టెంబర్12(సాక్ష్యం): తెలంగాణలోని ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలు సంచలన నిర్ణయం తీసుకున్నాయి.

2 లో

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు



న్యూఢిల్లీ,సెప్టెంబర్12(సాక్ష్యం): భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు,

మిగతా 3 లో..

# ఆలయాలను సిద్ధం చేయండి

### దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు

తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు

పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్12(సాక్ష్యం): గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు– చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు– చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు– పుష్కరాల ఏర్పాట్లు–, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు–,

మిగతా 2 లో..

## ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం

తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం

మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు

హైదరాబాద్ మూసీకి భారీగా వరదపోటు

జంటజలాశయాలకు మరోమారు వరద

దిగువకు నీటి విడుదలతో మూసీ ఉరకలు

పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

2 లో

## సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు

ఖనిజాల తవ్వకాల్లోనూ సింగరేణికి ప్రాధాన్యం ఇవ్వాలి

గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతున్న సింగరేణి

మీడియా సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి



హైదరాబాద్,సెప్టెంబర్12(సాక్ష్యం): సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని

మిగతా 3 లో..


VISIT

12-13-14 Sept 2025

Venue: Hitex Exhibition Center Hyderabad

Free Entry: 10.30-6.30PM

9th Year

Industrial & Engineering Expo

indexpo™

www.indexpo.co.in



Meet Here Important Confirm Participants

| Name of Party | City | Name of Party | City | Name of Party | City |
|---|---|---|---|---|---|
| 3 Idea Technology LLP | Mumbai | Hydro Mechanic Transmission | Hyderabad | SR Advantech Systems Pvt. Ltd. | Hyderabad |
| ACME Safety Wears Limited | Kolkata | IDBI Bank Ltd. | Hyderabad | Sreeven CNC Technologies Pvt. Ltd. | Hyderabad |
| Aluminium centre Pvt Ltd. | Secunderabad | Indigo Pre Engineered Building | Sangareddy | Sri Bhavani Metals Private Limited | Hyderabad |
| Alupak Alluminium Pvt. Ltd. | Secunderabad | Kameshwara Technologies | Hyderabad | Sri Raj Industries (Anu Fastners) | Hyderabad |
| Amira International | New Delhi | KehanSri Technologies / Tata Power | Hyderabad | Sri Sai Beltings | Hyderabad |
| Anabham Industrial Belts | Hyderabad | Kishore Infratech (P) Ltd | Hyderabad | Srujana Industries LLP | Hyderabad |
| Anhad Spares & Tools Pvt. Ltd. | Mohali | K-Tech CNC Industries | Hyderabad | Stanjo LED Corporation | Hyderabad |
| Annapurna Interiors | Hyderabad | Laxmi Engineers | Hyderabad | Super Power Tools (BOSCH) | Vijayawada |
| AOF Filtration Systems Pvt. Ltd. | Hyderabad | Magic Pack Automations Pvt. Ltd. | Hyderabad | Superb Tools | Ahmednagar |
| Bakgiyam Engineering Pvt. Ltd. | Coimbatore | Mark Sealing Technologies | Secunderabad | Supernova Engineers Ltd. | Hyderabad |
| Bhagyalaxmi Industries | Hyderabad | Mitsuba systems India LLP | Mumbai | SV Enterprises | Secunderabad |
| Bice Enterprises | Bangalore | Multispan Control instruments | Ahmedabad | Tantragna Engineering LLP | Bangalore |
| Brux India | Sonipat | N E Fabricators | Jodhpur | Techwise Projects Pvt. Ltd. | Hyderabad |
| Bureau Of Indian Standards | Hyderabad | Namika Corporation | Vasai-Virar | The Mithra Agencies | Hyderabad |
| Cohere Tech India Pvt. Ltd. | Hyderabad | Om International | Secunderabad | Tirupati Aqua Tech | Secunderabad |
| Compucare India Pvt. Ltd. | Vadodara | P Cad Cam Customization Pvt. Ltd. | Hyderabad | Tirupati Polymers | Secunderabad |
| Consolidated Swift Industries Ltd. | Navi Mumbai | Parmeshwar Metal | Rajkot | Triangle Technologies Pvt. Ltd. | Navi Mumbai |
| Dhananjai Equipments Pvt. Ltd. | Hyderabad | Pragathi Agrotech Industry | Hyderabad | Trident Refrigeration Pvt. Ltd. | Hyderabad |
| DSP Enterprises | Hyderabad | Prima Equipment | Vadodara | Varun Engineers | hyderabad |
| EBIZ Technix.com Pvt. Ltd. | Secunderabad | Rabban Control Solution Pvt Ltd. | Bangalore | Varun FPI Aero System | Hyderabad |
| Ergen Plastic Industries | Jodhpur | Rajasthan Alloys Steels | Hyderabad | Vinayak Automation Products | Secunderabad |
| Excel Electromagnetic | Udaipur | Relyon Softech Ltd. | Navi Mumbai | Vishal Hydraulics | Gurgaon |
| Extreme Packaging Machine | Indore | Roof Sense | Chennai | VSA Power Transmission | Hyderabad |
| Frugalhacks Pvt. Ltd | Hyderabad | Sabitha Engineering Corporation | Secunderabad | VVE Transformers Pvt. Ltd. | Hyderabad |
| G B Air Solutions | Hyderabad | Saini Wire and Cables Pvt. Ltd. | Hyderabad | Wol 3D India Ltd. | Mumbai |
| Gayatri Technologies | Hyderabad | Saraswathi Associates | Hyderabad | Yantrang CNC Automation | Rajkot |
| Holmarc Opto-Mechtronics Ltd | Kochi | Sedan Engineering Enterprises | Hyderabad | | |

Business Opportunity for Every Visitor
Dealers, Distributors and Manufacturers

Scan to View Exhibitors Details

B2B Market Place

Visitor Registration

Scan with Google

Jeedimetla Industries Association

CIA Cherlapally Industries Association Hyderabad, Medchal District, Telangana

: Organiser :

IndoreInfoline

www.indexpo.co.in

Solar

Electricals


Hand Tools

Machine Tools

Process

Valves

Safety Equipments

Rubber Products

Robotics


# సంపాదకీయం

## దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !

ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్ధతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ధ రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

# ఆలయాలను సిద్ధం చేయండి



ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు- వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు- భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ఎ÷-లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు- గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు- గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు- అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

## సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, -ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు- ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ-జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.

## కర్నాటకలో మళ్లీ కులగణన

అక్టోబర్ 7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడించారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో పాటు- సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని.. ప్రజలందరికీ సమాన సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం చెబుతోంది. దాని ప్రకారమే.. ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుందని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టనున్నట్లు- ప్రకటన వెలువడింది. రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇటీవల కర్ణాటక ప్రభుత్వానికి సూచించింది.

# ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం

**తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం**

**మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు**

**హైదరాబాద్ మూసీకి భారీగా వరదపోటు**

**జంటజలాశయాలకు మరోమారు వరద**

**దిగువకు నీటి విడుదలతో మూసీ ఉరకలు**

**పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

హైదరాబాద్,సెప్టెంబర్12(సాక్ష్యం): ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిల్లపల్లి-ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం



పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు గేట్లు- ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు- ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మలచెరువు మత్తడి పడుతుండడంతో అటు-వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. మరో మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామ పరిధిలోని ఇందిరాసాగర్ నిండుకుండలా మారి అలుగు పోస్తోంది. మజీద్‌పూర్, గుంతపల్లి గ్రామాల మధ్య ఏరులో వరద నీరు ఉరకలేస్తోంది. కల్వర్టు మీదుగా వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు మరోమారు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు జీహెచ్‌ఎంసీ అధికారులు. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ. జియాగూడ, పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూసీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపూల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు- నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు. అలాగే, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు- ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.

## కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తున్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు- టీపీసీసీ ప్రకటించింది.

## ఈ నెల 15 నుంచి కాలేజీలు బంద్

ఈ నెల 15వ తేదీ నుంచి నిరవధిక బంద్‌కు రెడీ అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నాయి. సెప్టెంబర్ 15న ఇంజినీర్స్ డే నేపథ్యంలో ఆ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తూ ఇంజినీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ సహా వృత్తి విద్యా కాలేజీలు బంద్ పాటిస్తాయని ఉన్నత విద్యా సంస్థల ఫెడరేషన్ తెలిపింది. ఈ క్రమంలో ఉన్నత విద్యామండలి



చైర్మన్‌ను కలిసిన ఫెడరేషన్ నాయకులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు సుమారు రూ.10 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ నిధులు తక్షణమే విడుదల చేయకపోతే కాలేజీల నిర్వహణ తీవ్రంగా దెబ్బతింటుందని.. విద్యా రంగం అగాధంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా కాలేజీల యాజమాన్యాలు ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కలిసి బకాయిల విడుదలకు విజ్ఞప్తి చేశాయి. ఈ సమస్యపై ప్రభుత్వానికి మెమోరాండం కూడా అందజేశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరసనగా ఈ నెల 15వ తేదీ నుంచి వృత్తి విద్యా కాలేజీలను మూసివేస్తున్నట్టుగా ప్రకటించారు. కాలేజీల బంద్ కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బకాయిల వివాదం కారణంగా విద్యార్థులు నష్టపోకూడదని, ప్రభుత్వం %-% కాలేజీల యాజమాన్యాలు త్వరగా ఒక పరిష్కారానికి రావాలని వారు ఆశిస్తున్నారు.

## బ్రహ్మానందం ప్రతిభ కలిగిన నటుడు

**తెరపై ఆయన కనిపిస్తేనే ఆనందం**

**ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్య**

న్యూఢిల్లీ,సెప్టెంబర్12(సాక్ష్యం): తెలుగు సినిమా పరిశ్రమకు దొరికిన వజ్రం హాస్యనటు-డు బ్రహ్మానందం. తెలుగు చిత్రాల్లోనే కాకుండా అనేక విభిన్న భాషా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిచయం అక్కర్లేని వ్యక్తిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతోమందికి మార్గదర్శకం. బ్రహ్మానందం తాజాగా రాసిన తన ఆత్మకథ పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. స్క్రీన్ మీద



బ్రహ్మానందం కనిపిస్తేనే ప్రేక్షకులకు నవ్వొస్తుందని వెంకయ్య నాయుడు అన్నారు. బ్రహ్మానందం హిందీ, ఇంగ్లీష్ లో మి అండ్ మై పేరుతో పుస్తకాన్ని రాయగా, ఈ పుస్తకాన్ని ఢిల్లీలో వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. బ్రహ్మానందం సినిమాల్లో ఎనలేని పేరును సంపాదించుకున్నారు. ఆయన జీవిత చరిత్రను హిందీ, ఇంగ్లీష్ లో తీసుకొచ్చారు. ఆ పుస్తకాన్ని నేను ఆవిష్కరించడం సంతోషంగా ఉంది. బ్రహ్మానందం ఇప్పటికే 1200 ల సినిమాల్లో నటించారు. ఆయన ప్రేక్షకులకు ఎప్పటికీ ఫేవరెట్. ఆయన పుస్తకం ఆరు భాషల్లో వస్తోంది. బ్రహ్మానందం స్క్రీన్ మీద కనిపిస్తేనే ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. బ్రహ్మానందం ఇప్పటికీ సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు. ఆయన అలుపెరగని ఆర్టిస్ట్. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ మాతృభాషను నేర్చుకోవాలి. ఈ పుస్తకాన్ని హిందీ భాషలో తేవడం సంతోషం. ఎందుకంటే ఎక్కువ మంది మన దేశంలో మాట్లాడేది హిందీ భాష. మాతృభాషతో పాటు- అవసరం అయిన భాషలు నేర్చుకకోవాలి. దేశంలో ఎక్కువ మందికి చేరువ కావాలంటే హిందీ అవసరం. ప్రపంచంలో మనుగడ సాగించి ఎదగాలంటే ఇంగ్లీష్ అవసరం. మన ఇండియా అభివృద్ధి బాగా చెందుతోంది అంటూ తెలిపారు వెంకయ్య నాయుడు. 30 ఏళ్ల సినీప్రస్థానంలో వెయ్యికిపైగా చిత్రాల్లో నటించిన హాస్యరాజు బ్రహ్మానందం అని వెంకయ్య నాయుడు కొనియాడారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన గొప్పనటుడని ప్రశంసించారు. పాకపాకలు షో ద్వారా బ్రహ్మానందం సినీరంగంలోకి అడుగుపెట్టారని గుర్తు చేశారు. సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలోకి వచ్చి శిఖరాగ్ర స్థానానికి చేరుకున్న ఆయన ప్రస్థానం ఒక ప్రభంజనమని కొనియాడారు. ఈ పుస్తకం దేశవ్యాప్తంగా ఉన్న పాఠకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే బ్రహ్మానందం.. మానవతా విలువలకు ప్రతీకని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు

**మొదటిపేజీ తరువాయి..**

అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాకులు ప్రైవేటు– వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులు ఇప్పటికే ప్రైవేటు– వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళుతుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్ లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో, కర్ణాటకలో రాగి, బంగారం, మైనింగ్ గనుల తవ్వకాల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొన్నదని భట్టి తెలియజేశారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో వెళ్తుందని, దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంలో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనడం లేదని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో ఎందుకు పాల్గొనడం లేదో పరిశీలించాలని అన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్ లు ప్రైవేటు– వ్యక్తుల వెళ్తాయని, సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాక్ లు



దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కొత్త బ్లాక్ లు కేటాయించకపోవడంతో సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి వస్తోందని, కొత్త బ్లాక్ లు రాకుంటే సింగరేణి మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సింగరేణికి కొత్త బ్లాక్ లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు– రాష్ట్రానికి నష్టం అని హెచ్చరించారు. వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కీ

**మొదటిపేజీ తరువాయి..**

నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించినట్లుగా సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కాగా.. నేపాల్ రాజకీయాల్లో కొద్ది రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నేపాల్ రాజకీయ సంక్షోభం రోజుకో మలుపు తిరుగుతోంది. తాత్కాలిక ప్రధానిగా పలువురి పేర్లు వినిపించాయి. రెండు రోజుల పాటు తాత్కాలిక ప్రధాని ఎవరనే అంశంపై చర్చలు జరిగాయి. ఎట్టకేలకు తాత్కాలిక ప్రధానమంత్రిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఆమె పేరును జెన్ జెడ్ ఉద్యమకారులు ఎంపిక చేశారు. ఆమె ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సామాజిక మాధ్యమంపై నిషేధం, అవినీతికి వ్యతిరేకంగా యువతరం (జెన్–జీ) చేపట్టిన తీవ్ర నిరసనల ఫలితంగా ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలతో దేశంలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, జెన్–జీ



నిరసనకారులు, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్, ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్డెల్ మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. అందరి మధ్య కుదిరిన ఏకాభిప్రాయం మేరకు సుశీల కర్కీని ఆపద్ధర్మ ప్రధానిగా నియమించేందుకు మార్గం సుగమమైంది. ఆమె నేతృత్వంలో చిన్న మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయనున్నారు. తొలి మంత్రివర్గ సమావేశం జరిపి, ఫెడరల్ పార్లమెంటుతో పాటు ఏడు రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయాలని సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి, తాత్కాలిక ప్రధాని పదవికి తొలుత పలువురి పేర్లు వినిపించాయి. దేశ విద్యుత్ సంక్షోభాన్ని పరిష్కరించి పేరుగాంచిన ఇంజనీర్ కుల్మన్ ఘీసింగ్ పేరు బలంగా ప్రచారంలోకి వచ్చింది. అదేవిధంగా, నిరసనకారుల్లో మంచి ఆదరణ ఉన్న ఖాట్మండు మేయర్, ర్యాపర్-రాజకీయవేత్త బాలేంద్ర షా కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, ప్రధాని పదవి చేపట్టేందుకు ఆయన ఆసక్తి చూపలేదని, సుశీలా కర్కీ అభ్యర్థిత్వానికే మద్దతు తెలిపారని సమాచారం. దీంతో, అన్ని వర్గాల ఆమోదంతో సుశీల కర్కీ ఎంపిక ఖరారైంది.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి..**

మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి





అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చెరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

# ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

## క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్

వాషింగ్టన్, సెప్టెంబర్12(సాక్షి): రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్–అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు– చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు– భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు– తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు. 2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు– చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ– అయ్యారు. ఇక గతేడాది సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి క్వాడ్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నవంబరులో న్యూఢిల్లీలో జరగబోయే సదస్సుకు ఆయా దేశాధినేతలు హాజరు కానున్నారు. ఈ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం ఈ ఏడాది జనవరిలో అమెరికాలో జరిగిన విషయం తెలిసిందే.


**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ. కలకొండ సాగర చారి, తండ్రి: కలకొండ బాలాచారి,** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం మునిసిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారం గ్రామంలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో 450 చదరపు అడుగుల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా కలిగిన సర్వే నెం. 124/ఎ, 55 చదరపు గజాలు లేదా 43.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల ఇల్లు కొనుగోలు చేయుటకు, కొంపల్లికి **చెందిన దరఖాస్తు** కలిగిన దానిని హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 14.12.2017 తేదీతో కలిగిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీతో కూడిన అమ్మకపు ఒప్పందం దస్తావేజు డాక్యుమెంట్ నెం. 7549/2017, రిజిస్ట్రర్డ్ ఆఫీస్ నారపల్లి, (2) 15.02.2010 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 269/2010, రిజిస్ట్రర్డ్ ఆఫీస్ నారపల్లి, (3) 04.10.2007 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 58/2007, రిజిస్ట్రర్డ్ ఆఫీస్ నారపల్లిలో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ల యొక్క సర్టిఫైడ్ కాపీలు ఉన్నవి. విచారణలో ఒరిజినల్స్ కలిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్లను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడియున్నారు. ఎవరైన వ్యక్తి/ వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినముల లోపుగా దిగువ సంతకం దారుకు తెలియ చేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహారెడ్డి,**
**ప్యానల్ అడ్వకేట్**
**క్యాన్ఫిన్ హోంస్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంటి నం. 11-13-194/1/4,**
**ప్లాట్ నం. 5, రోడ్ నం. 3,**
**గ్రీన్స్ హిల్స్ కాలనీ, కొత్తపేట,**
**రంగారెడ్డి జిల్లా - 500 035.**
**ఫోన్ నం. 6301426732**



**పంజాబ్ & సింధ్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ సంస్థ)
ARB, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ -500 001
ఫోన్: 040-24758063, ఇమెయిల్ : h1558@psb.co.in

**వ్యక్తిగత వస్తువులు/గృహోపకరణాల తొలగింపు నోటీసు**

**టు: 1) M/s ఓం శ్రీ భవానీ ఇండస్ట్రీస్,** ప్రొ. శ్రీ వడ్నాల రామ్మోహన్ తండ్రి వి.నారాయణ, ప్లాట్ నెం. 243, ఐడిఏ రాంపూర్, వరంగల్, తెలంగాణ- 506151.
**2) శ్రీ వడ్నాల రామ్మోహన్ తండ్రి వి.నారాయణ,** R/o ఇం.నం. 2-7-394, ఎక్సైజ్ కాలనీ, సుబేదారి, హన్మకొండ, వరంగల్ అర్బన్, తెలంగాణ- 506001.
**3) శ్రీమతి వడ్నాల మమత, భర్త వడ్నాల రామ్మోహన్,** R/o ఇం.నం. 2-7-394, ఎక్సైజ్ కాలనీ, సుబేదారి, హన్మకొండ, వరంగల్ అర్బన్, తెలంగాణ- 506001.
**విషయం:- లోన్ A/c నం.** 15301600000005 & 15301200000111 - మున్సిపల్ ఇంటి నంబర్లు 1-2-19 & 20, గగన్‌మహల్ రోడ్, దోమల్‌గూడ, హైదరాబాద్ 500029 వద్ద బ్లాక్ E లోని 2వ అంతస్తులోని ఫ్లాట్ నంబర్ E-2025 లోని 1696.50 చదరపు అడుగుల విస్తీర్ణంలో స్టిల్ట్ లేదా సెల్లార్‌లో 1(ఒక) కారుకు 128 చ. అడుగుల పార్కింగ్ స్థలంతో పాటు, 2899.25 చదరపు గజాల విస్తీర్ణంలో 50 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో పాటు. **ఫ్లాట్ సరిహద్దు: ఉత్తరం:** ఫ్లాట్ నం. 204 'డి' బ్లాక్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** మెట్లు & కారిడార్ వద్ద ఉన్న మీ వస్తువులను తీసుకెళ్లమని నోటీసు.

**సర్/మేడమ్,**
పంజాబ్ మరియు సింధ్ బ్యాంక్ నుండి అధీకృత అధికారి అయిన **సునీల్ పన్వర్** అనే నేను, IXAddl చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ హైదరాబాద్, Crl.Mp.no. 571/2024 లోని కోర్టు ఆదేశాల ప్రకారం నియమితులైన అడ్వకేట్ కమీషనర్ కిరణ్‌రాజ్ **09-12-2024న** షెడ్యూల్ ఆస్తిని ఖాళీ చేయమని మీకు నోటీసును అందజేసారు, కానీ షెడ్యూల్ ఆస్తి నుండి మీ విలువైన చరాస్తులను తొలగించడానికి మీకు తగినంత సమయం మంజూరు చేయబడినప్పటికీ మీరు ముందుకు రాలేదు లేదా మీ వస్తువులను తీసుకోలేదు, కానీ మీరు అలా చేయడంలో విఫలమయ్యారు. అందువల్ల వేరే మార్గం లేనందున, **22-01-2025న** అడ్వకేట్ కమిషనర్ ఆస్తిని **భౌతికంగా స్వాధీనం** చేసుకుని పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారికి అప్పగించారు మరియు ఆస్తి పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ కస్టడీలో ఉంది. SARFAESI చట్టం 2002 ప్రకారం ఆస్తి అమ్మకపు వేలం ప్రక్రియను దిగువ సంతకందారు కొనసాగిస్తున్నారని మరియు ఆస్తి యొక్క ఖాళీ స్వాధీనాన్ని విజయవంతమైన కొనుగోలుదారుకు అప్పగించడం చాలా అవసరమని మీకు తెలియజేయడానికే ఇది. అధీకృత అధికారి ఇప్పటికే 08-08-2025 తేదీన ఖాళీ చేయమని నోటీసును అందించారు.
ఈ పరిస్థితులలో, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 రోజులలోపు పైన పేర్కొన్న షెడ్యూల్ ఆస్తి నుండి మీ అన్ని ముఖ్యమైన చరాస్తులను తీసివేయమని మీరు ఇందుమూలంగా అభ్యర్థించబడుతున్నారు. షెడ్యూల్ ఆస్తి నుండి మీ చరాస్తులను తొలగించడానికి మీకు వీలుగా పరస్పరం అనుకూలమైన సమయాన్ని నిర్ణయించడానికి మీరు క్రింద సంతకందారు మొబైల్ నంబర్ 9855227889ని కూడా సంప్రదించవచ్చు. అందువల్ల, పేర్కొన్న నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 రోజులలోపు షెడ్యూల్ ఆస్తిలో అందుబాటులో ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకోవాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము, లేకుంటే ఆ వస్తువులు షెడ్యూల్ ఆస్తి నుండి తీసివేయబడి వేర్ హౌస్‌కు మార్చబడతాయి మరియు దానిని తరలించేటప్పుడు జరిగే ఖర్చులు, అద్దె మరియు ఏవైనా నష్టాలకు మీరే బాధ్యత వహించాలి.

తేది: 12.09.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ — **పంజాబ్ & సింధ్ బ్యాంక్**



**షెడ్యూల్ I**
**ఫారం ఎ**
**బహిరంగ ప్రకటన**
**ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డ్ ఆఫ్ ఇండియా (వాలంటరీ లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2017 యొక్క రెగ్యు. 14)**
**ఫ్లెక్సిటి టెక్నాలజీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వాటాదారుల దృష్టికి**

| | | |
|---|---|---|
| 1 | కార్పొరేట్ వ్యక్తి పేరు | **ఫ్లెక్సిటి టెక్నాలజీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్** |
| 2 | కార్పొరేట్ వ్యక్తిని విలీనం చేసిన తేదీ | 17/12/2022 |
| 3 | ఏ అధికారి కింద కార్పొరేట్ వ్యక్తి విలీనం చేయబడ్డారు/నమోదు చేయబడ్డారు | ఆర్ఓసి హైదరాబాద్ |
| 4 | కార్పొరేట్ వ్యక్తి గుర్తింపు నంబర్ / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిటీ నంబర్ | U72900TG2022FTC169350 |
| 5 | కార్పొరేట్ వ్యక్తి రిజిస్టర్డ్ కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా ఉంటే) చిరునామా | ఫ్లోర్ 2, వివిసి కోణార్క్, ప్లాట్ నం. 5 జూబ్లీ ఎనక్లేవ్, హైటెక్ సిటీ, హైదరాబాద్ 500081 తెలంగాణ, ఇండియా |
| 6 | కార్పొరేట్ వ్యక్తి లిక్విడేషన్ ప్రారంభ తేదీ | 10-సెప్టెంబర్-2025 |
| 7 | పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, టెలిఫోన్ నంబర్ మరియు లిక్విడేటర్ రిజిస్ట్రేషన్ నంబర్ | శ్రీ గిరీష్ కంబదరాయ. నమోదిత చిరునామా: నెం.36, చతుర హోమ్స్, 2వ మెయిన్, మీనాక్షినగర్, బసవేశ్వరనగర్, బెంగళూరు - 560079, కర్ణాటక. కార్యాలయ చిరునామా: 207, బిందు గెలాక్సీ, నం. 2, 1వ మెయిన్, కార్డ్ రోడ్, ఇండస్ట్రియల్ టౌన్, రాజాజీనగర్, బెంగళూరు - 560010, కర్ణాటక, ఇమెయిల్: cmagirish999@gmail.com. మొబైల్: 9980695702. రెజి నెం.: IBBI/IPA-003/IPN000127/2017-18/11403 |
| 8 | క్లెయిమ్‌ల సమర్పణకు చివరి తేదీ | 10-అక్టోబర్-2025 |

**ఫ్లెక్సిటి టెక్నాలజీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ 10-సెప్టెంబర్-2025న** స్వచ్ఛంద లిక్విడేషన్ ప్రారంభించిందని ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడింది. **ఫ్లెక్సిటి టెక్నాలజీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వాటాదారులు **10-అక్టోబర్-2025న** లేదా అంతకుముందు వారి క్లెయిమ్‌ల రుజువును ఐటమ్ 7 కు సంబంధించి పేర్కొన్న చిరునామాలోని లిక్విడేటర్‌కు సమర్పించాలని ఇందుమూలంగా కోరుతున్నారు. ఆర్థిక రుణదాతలు తమ క్లెయిమ్‌ల రుజువును ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా మాత్రమే సమర్పించాలి. అన్ని ఇతర వాటాదారులు వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా క్లెయిమ్‌ల రుజువును సమర్పించవచ్చు. తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్ రుజువులను సమర్పించడం జరిమానాలకు దారితీస్తుంది.

**గిరీష్ కంబదరాయ**
లిక్విడేటర్
ఫ్లెక్సిటీ టెక్నాలజీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ -
రెజి నెం.: IBBI/IPA-003/IP-N000127/2017-18/11403
AFA No: AA3/11403/02/300626/301304 కింద
AFA చెల్లుబాటు వ్యవధి: 09/04/2025 నుండి 30/06/2026 వరకు

తేదీ: 10-సెప్టెంబర్-2025
స్థలం: బెంగళూరు



इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

హైదర్షాకోట్ బ్రాంచ్ (సిబిఎస్ - 6229) మెయిన్ రోడ్, హైదర్షాకోట్, గోల్కొండ పోస్ట్, రాజేంద్రనగర్ మండలం, సన్ సిటీ మెయిన్ రోడ్, రంగారెడ్డి జిల్లా 500091, ఫోన్ నం: 040 - 29390321

**అనుబంధం- IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]**
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు**
ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగాముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా శ్రీ చాకలి కుర్మయ్య (రుణగ్రహీత మరియు తనఖాదారు) మరియు శ్రీ అలుగాని సుదర్శన్‌గౌడ్ (గ్యారంటర్) వారి నుండి **ఇండియన్ బ్యాంక్, హైదర్షాకోట్ బ్రాంచ్**, సెక్యూర్డ్ క్రెడిటర్ కు చెల్లించాల్సిన **రూ. 13,90,022/- (రూపాయలు పదమూడు లక్షల తొంభై వేల ఇరవై రెండు మాత్రమే)** 07.09.2025 నాటికి, రాబట్టుకునేందుకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తిని, ఇండియన్ బ్యాంక్, హైదర్షాకోట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ తీసుకున్న **భౌతిక/నిర్మాణాత్మక** (సింబాలిక్) (ఏది వర్తిస్తుందో) స్వాధీనంలో ఉన్న క్రింద వివరించిన స్థిరాస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** ప్రాతిపదికన **15.10.2025న** విక్రయించబడుతుంది. ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకానికి తీసుకురావాలని ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

**ఆస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్ర నగర్ మండలం, కిస్మత్‌పూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, "సాయి బాబా నగర్ కాలనీ" వద్ద సర్వే నెం.164లో ప్లాట్ నెం.318/భాగం (పశ్చిమ భాగం)లో నిర్మించబడిన ఇంటి మొత్తం భాగాన్ని సమానమైన తనఖా 113.00 చదరపు గజాలు, 9446.00 చదరపు మీటర్లకు సమానం (226.50 చదరపు గజాలలో) బిల్టప్ ఏరియా 893.00 చదరపు అడుగుల విస్తీర్ణం. ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.319, తూర్పు: ప్లాట్ నెం.318(ఇ/పి), పశ్చిమం: పొరుగువారి భూమి.

| | |
|---|---|
| ప్రాపర్టీ మీద ఎన్‌కంబ్రెన్స్, ఏవైనా | ఏమీ లేవు |
| **రిజర్వ్ ధర** | రూ. 58,88,000/- |
| **ఇఎండి అమౌంట్** | రూ.5,88,000/- |
| **బిడ్ ఇంక్రిమెంటల్ అమౌంట్** | రూ. 10000/- |
| **ఇ-వేలం తేదీ మరియు సమయం** | 15.10.2025 ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 4.00 గం॥లు |
| ప్రాపర్టీ ఐడి నం. | IDIB50300744516A |

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (**https://www.baanknet.com**)ని సందర్శించాలి, సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com కు ఇమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: **https://www.baanknet.com** మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి PSB అలయన్స్ ప్రై. లిమిటెడ్, సంప్రదింపు నంబర్ 8291220220ను సంప్రదించండి. **https://www.baanknet.comతో వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు** పైన పేర్కొన్న **ఆస్తి ఐడి నంబర్‌ను** ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించడం జరుగుతుంది.

**తేది: 13.09./2025** — **అధీకృత అధికారి**
**ప్రదేశం: హైదర్షాకోట్** — **ఇండియన్ బ్యాంక్**

**QR కోడ్**

| బ్యాంక్ వెబ్‌సైట్ | ఇ-వేలం వెబ్‌సైట్ | డాక్యుమెంట్ (అమ్మకపు నోటీసు చిత్రం) |
|---|---|---|
| www.indianbank.in | https://baanknet.com | |
| ప్రాపర్టీ లొకేషన్ 17.339175 78.382327 | ప్రాపర్టీ యొక్క వీడియో | ప్రాపర్టీ యొక్క ఫోటో |

**సంప్రదించాల్సిన వ్యక్తి: 1. బ్రాంచ్ మేనేజర్, ఎ విద్యాసాగర్ మొ: 7995077903**
**2. అధీకృత అధికారి దీపక్ కె శ్రీవాస్ ఫోన్: 9848172875**



**డిసిబి బ్యాంక్ లిమిటెడ్**
**నమోదిత కార్యాలయం:** 601 & 602, పెనిన్సులా బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ A, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై - 400 013.

DCB BANK

**పబ్లిక్ నోటీసు**
**ఆభరణాల వేలం కోరుతూ ఆహ్వాన ప్రకటన**

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు **DCB బ్యాంక్ లిమిటెడ్** (DCB బ్యాంక్)లో తాకట్టు పెట్టిన జ్యువెలరీకి సంబంధించి **DCB బ్యాంక్ లిమిటెడ్** నుండి పొందే సౌకర్యాలలో మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయబడ్డాయి. తాకట్టు పెట్టిన ఆభరణాలు మొత్తం బకాయిలు చెల్లించడంలో విఫలమైనందున మేము వాటిని వేలం వేయడానికి పూనుకున్నాము. **DCB బ్యాంక్ లిమిటెడ్** ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(ల)ను తీసివేయడానికి / వేలం తేదీ(ల)ని మార్చడానికి అధికారం కలిగి ఉంది. వేలం ఆన్‌లైన్‌లో **https://egold.auctiontiger.net** ద్వారా **20-09-2025 మ॥ 12:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల** వరకు నిర్వహించబడుతుంది.

| క్ర.సం. | ఖాతాదారు ఐడి | ఖాతాదారు పేరు | లొకేషన్/ప్రదేశం | క్ర.సం. | ఖాతాదారు ఐడి | ఖాతాదారు పేరు | లొకేషన్/ప్రదేశం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 100198726 | మన్నె రాంరెడ్డి | హైదరాబాద్ | 108 | 101446006 | బావోజుల కిరణ్ కుమార్ | హైదరాబాద్ |
| 2 | 105556264 | గడ్డం రఘువంశీ | వరంగల్ | 109 | 106964213 | కాసిపేట మణిరాజ్ | కరీంనగర్ |
| 3 | 106710831 | వినోద్ జైన్ | హైదరాబాద్ | 110 | 104298714 | సయ్యద్ వసిఉల్లా | కరీంనగర్ |
| 4 | 100484318 | నరేష్ చంద్ర భారత | వరంగల్ | 111 | 102900166 | మేకల శ్రవణ్ | భూపాలపల్లి |
| 5 | 107779978 | బానోత్ నగేష్ | హైదరాబాద్ | 112 | 105187172 | పెరుమండ్ల మల్లేష్ | భూపాలపల్లి |
| 6 | 106516724 | ముడెడ్ల ప్రవీణ్ | వరంగల్ | 113 | 107876206 | అజ్మీరా రజిత | భూపాలపల్లి |
| 7 | 100918795 | దుంపల ప్రవీణ్ కుమార్ | వరంగల్ | 114 | 104736356 | మేకల సతీష్ | భూపాలపల్లి |
| 8 | 105699608 | శ్రీరాములు రాములు | హైదరాబాద్ | 115 | 102800566 | బగ్గలి జమున | పాంగ్రా |
| 9 | 105564288 | చిటిపోతు నారయ్య | హైదరాబాద్ | 116 | 102801314 | సతీష్ యర్రవరపు యర్రా | రంగా రెడ్డి |
| 10 | 107945314 | సదియా హలీమా | వరంగల్ | 117 | 107658283 | దుర్గం శ్రీకాంత్ | మంచిర్యాల |
| 11 | 107467195 | తిర్లాపురం సులోచన | హైదరాబాద్ | 118 | 105086688 | మరిసెట్టి కావేరి | మంచిర్యాల |
| 12 | 101927800 | నేలకొండ రాఘవేందర్ రావు | వరంగల్ | 119 | 102005560 | వెంకట్ రావు కల్వకుంట్ల | రంగా రెడ్డి |
| 13 | 103266886 | బత్తిని మంజుల | వరంగల్ | 120 | 101637235 | మహ్మద్ అంకూస్ | కొత్తపల్లి |
| 14 | 100502708 | నోముల శ్రీనివాస్ | హైదరాబాద్ | 121 | 107443914 | జోగా సాయి వివేక్ | ఖమ్మం |
| 15 | 106996581 | ఈగ నవీన్ కుమార్ | వరంగల్ | 122 | 106129148 | కట్కూరి గోపాల్ రెడ్డి | భూపాలపల్లి |
| 16 | 108176879 | వడ్డే జగన్ | హైదరాబాద్ | 123 | 107528449 | ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి | కొత్తపల్లి |
| 17 | 107925485 | ధమేర రోహిన్ కుమార్ | వరంగల్ | 124 | 107700411 | రాజు దూలం | భూపాలపల్లి |
| 18 | 106626091 | ఎం భూమిక | హైదరాబాద్ | 125 | 105215861 | కుర్రె స్వాతి | భూపాలపల్లి |
| 19 | 107805436 | కొలిపాక సందీప్ | హైదరాబాద్ | 126 | 107821166 | కెక్కిరేణి అనుదీప్ | సూర్యాపేట |
| 20 | 106492307 | అక్కలాదేవి బాలాజీ | హైదరాబాద్ | 127 | 106815495 | బత్కా కిష్టయ్య | మేడ్చల్-మల్కాజిగిరి |
| 21 | 107280226 | అబ్దుల్ ఖలీల్ | హైదరాబాద్ | 128 | 107809327 | గుంజి కళ్యాణి | భూపాలపల్లి |
| 22 | 103172861 | దండి అంజయ్య | వరంగల్ | 129 | 106905765 | పెద్దపల్లి శ్రీరామ్ | మంచిరియల్ |
| 23 | 102695421 | కోట వినత | వరంగల్ | 130 | 106652406 | బొజ్జం మహేందర్ | భూపాలపల్లి |
| 24 | 106715078 | ఒర్సురాజ శేఖర్ | హైదరాబాద్ | 131 | 105197462 | కన్నెవేణి సురేష్ | భూపాలపల్లి |
| 25 | 106788736 | పగడాల శ్రీను | హైదరాబాద్ | 132 | 106722761 | ఎర్రోళ్ల ప్రవీణ్ కుమార్ | సంగారెడ్డి |
| 26 | 106857653 | మసరత్ ఖాటూన్ | హైదరాబాద్ | 133 | 106241239 | ఒరగంటి ధారి | మోతేజి |
| 27 | 100486393 | కోట సత్య నారాయణ రెడ్డి | వరంగల్ | 134 | 106892380 | రాజు వరుకోలు | నర్సాపూర్ |
| 28 | 103400176 | డ్యూరెనాజ్ | వరంగల్ | 135 | 103970137 | ముక్తి కుమారి | ఖమ్మం |
| 29 | 102019265 | ఆంద్ర స్వర్ణలత | వరంగల్ | 136 | 106652079 | కేతం బక్కయ్య | భూపాలపల్లి |
| 30 | 102448844 | కొడకండ్ల వైష్ణవి | వరంగల్ | 137 | 106775890 | అల్వాలా లక్ష్మయ్య | మేడ్చల్-మల్కాజిగిరి |
| 31 | 107661385 | మొహమ్మద్ సమీర్ ఖాన్ | హైదరాబాద్ | 138 | 107498935 | నయీమా సుల్తానా | మంచిర్యాల |
| 32 | 104311200 | కన్యాధార శశాంక | హైదరాబాద్ | 139 | 107549521 | పోచం మొగిలి | మంచిర్యాల |
| 33 | 015109374 | జిల్లా విజయ్ కుమార్ | వరంగల్ | 140 | 107898265 | బండా సాగర్ రావు | కరీంనగర్ |
| 34 | 102819244 | బొజ్జ నమ్రత | వరంగల్ | 141 | 101639108 | మేడిపెల్లి రవీందర్ | కొత్తపల్లి |
| 35 | 106414571 | ప్రభావతి ముత్తా | హైదరాబాద్ | 142 | 102858151 | పోతుల మహేష్ | నర్సాపూర్ |
| 36 | 102220521 | జి వెంకటేష్ | హైదరాబాద్ | 143 | 106702919 | కొడగాని అనిల్ కుమార్ | భూపాలపల్లి |
| 37 | 102448843 | కొడకండ్ల లక్ష్మీనరసింహం | వరంగల్ | 144 | 107359073 | బంగారు సుమన్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 38 | 106985555 | రంగాపురం తిరుపతి | హైదరాబాద్ | 145 | 104770814 | మహమ్మద్ మునీర్ హుస్సేన్ | పాంగ్రా |
| 39 | 106977857 | మేకల నాగరాజు | హైదరాబాద్ | 146 | 106281619 | అక్కూబాయి రవీందర్ | పాంగ్రా |
| 40 | 106424840 | జిల్లపెల్లి నవీన్ | హైదరాబాద్ | 147 | 107335085 | బొద్దుల రవీందర్ | ఖమ్మం |
| 41 | 102806514 | తుమ్మడుపు భవానీ | హైదరాబాద్ | 148 | 105047985 | జక్కం షైనీ అగస్టిన్ | ఖమ్మం |
| 42 | 105541088 | మహమ్మద్ రహమత్ ఉల్లా | హైదరాబాద్ | 149 | 104491224 | వి సురేష్ | సంగారెడ్డి |
| 43 | 106488247 | ఎ అలివేలు | హైదరాబాద్ | 150 | 107708948 | షేక్ సయీద్ | ఖమ్మం |
| 44 | 102870596 | వేంకటేశ్వర్లు కందునూరి | హైదరాబాద్ | 151 | 108078519 | ముక్తి సందీప్ | ఖమ్మం |
| 45 | 107299340 | కోడెం నరేష్ | హైదరాబాద్ | 152 | 106605090 | అల్వాల సారిక | మేడ్చల్-మల్కాజిగిరి |
| 46 | 101993407 | గగన్ చైతన్య వల్లభు | హైదరాబాద్ | 153 | 107365117 | మున్నూరు నరేష్ | సంగారెడ్డి |
| 47 | 107373383 | జిల్లోజు బేబీ | హైదరాబాద్ | 154 | 103724526 | బాగోతుల తిరుపతి | కొత్తపల్లి |
| 48 | 106303126 | సాయిపోగు శ్రీలత | హైదరాబాద్ | 155 | 105595458 | తాడెం రాజు | కొత్తపల్లి |
| 49 | 104871006 | కొంతం శివకుమార్ | హైదరాబాద్ | 156 | 106996746 | బైన్ల అలాన్ | సంగారెడ్డి |
| 50 | 101472564 | డి బి అనురాధ | హైదరాబాద్ | 157 | 106501760 | గంగపురి భువి సంజీవిన్ | జడ్చర్ల |
| 51 | 105232097 | చెల్లింగి సింహాచలం | హైదరాబాద్ | 158 | 107142961 | షాహేదా | జడ్చర్ల |
| 52 | 106233418 | సంగనమోని శోభ | హైదరాబాద్ | 159 | 104233359 | పసుపుల నవీన్ కుమార్ | జడ్చర్ల |
| 53 | 108091156 | నల్ల గీత | హైదరాబాద్ | 160 | 107653232 | ఎ శేఖర్ | జడ్చర్ల |
| 54 | 105802843 | పగిల్లా నవీన్ | హైదరాబాద్ | 161 | 107431439 | బోస్సే అనిత | నర్సాపూర్ |
| 55 | 107717270 | మజన్ ప్రకాష్ | వరంగల్ | 162 | 105354551 | కావంపల్లి రాజశేఖర్ జిఓ | సంగారెడ్డి |
| 56 | 104736559 | చొప్పరి కిషన్ | హైదరాబాద్ | 163 | 107105084 | చేవెళ్ల సునీల్ | సంగారెడ్డి |
| 57 | 100941796 | మచ్చ మణెమ్మ | హైదరాబాద్ | 164 | 108078360 | మునుగల రాజు | సంగారెడ్డి |
| 58 | 101980900 | గొడ్డటి ఉమ | హైదరాబాద్ | 165 | 103640291 | జీడీ సందీప్ కుమార్ | కొత్తపల్లి |
| 59 | 102930972 | ఆరెపాటి భూలక్ష్మి దేవి | హైదరాబాద్ | 166 | 107882863 | ముత్యాలు విజయలక్ష్మి | సత్తుపల్లి |
| 60 | 105595592 | మాడిపడిగె శ్రీనివాస్ గౌడ్ | హైదరాబాద్ | 167 | 104808470 | కండ్లకొయ్య రవీందర్ | నర్సాపూర్ |
| 61 | 102859326 | కోట చంద్ర శ్రీనివాస్ | హైదరాబాద్ | 168 | 104162315 | షేక్ యాకుబ్బి | సత్తుపల్లి |
| 62 | 107642439 | జి నవీన్ | హైదరాబాద్ | 169 | 105671020 | దువ్వల మల్లవ్వ | నర్సాపూర్ |
| 63 | 102822423 | నడిగేపు కిరణ్ కుమార్ | హైదరాబాద్ | 170 | 107470285 | మోద్దుల మల్లేశం | సంగారెడ్డి |
| 64 | 107418952 | గంద్రతి వాసంతి | వరంగల్ | 171 | 102747531 | పోతురాజు భారతి | ఖమ్మం |
| 65 | 101384587 | ఎ చంద్రశేఖర్ వర్మ | హైదరాబాద్ | 172 | 105990106 | పనగంటి హెచ్ కుమార్ | మంచిర్యాల |
| 66 | 106594630 | ధరసింగ్ హిరామన్ జాదవ్ | హైదరాబాద్ | 173 | 107504457 | అద్దంకి గురవయ్య | సత్తుపల్లి |
| 67 | 102285333 | బేతాళ జ్యోతి | హైదరాబాద్ | 174 | 105214896 | పసరగొండ మానస | వరంగల్ |
| 68 | 104144914 | పున్నం శ్రవణ్ రెడ్డి | హైదరాబాద్ | 175 | 106823760 | కొడకండ్ల నాగేశ్వర రావు | వరంగల్ |
| 69 | 108218898 | తాటికొండ తిరుమల గౌడ్ | హైదరాబాద్ | 176 | 107455018 | శంకర్ నేనావత్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 70 | 106004935 | కొనుగంటి నాగిరెడ్డి | హైదరాబాద్ | 177 | 103959246 | మహ్మద్ అబ్దుల్ | సంగారెడ్డి |
| 71 | 101622461 | ఐతా శ్రీకాంత్ | హైదరాబాద్ | 178 | 107261472 | ములుకనూరు దేవేందర్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 72 | 107757280 | పమిడి నరసింహారావు | హైదరాబాద్ | 179 | 102472808 | రెడ్డి లోకేందర్ రెడ్డి | నర్సాపూర్ |
| 73 | 100166954 | మన్యం వెంకట్ రెడ్డి | హైదరాబాద్ | 180 | 106695272 | సుధా రాణి పెద్దబోయిన | ఖమ్మం |
| 74 | 106561204 | కుర్ర శివ కృష్ణ గౌడ్ | హైదరాబాద్ | 181 | 107721743 | గుడ్డూరు వేణు | సత్తుపల్లి |
| 75 | 101676081 | పల్లె మమత | హైదరాబాద్ | 182 | 106153408 | వాంకుడోత్ శాంతి | పెద్దతండా |
| 76 | 107910952 | జి ముత్యం | హైదరాబాద్ | 183 | 106487859 | పెరుమండ్ల భానుచందర్ | మేడ్చల్-మల్కాజిగిరి |
| 77 | 103178514 | వాడపల్లి సాయి కుమార్ | హైదరాబాద్ | 184 | 104235733 | చిలుకూరి వెంకటాచారి | ఖమ్మం |
| 78 | 104745172 | పగడాల నాగరాజు | హైదరాబాద్ | 185 | 105974867 | షియాక్ ఫాతిమా | సత్తుపల్లి |
| 79 | 106201035 | మహ్మద్ అర్షద్ ఉద్దీన్ AF | హైదరాబాద్ | 186 | 103336418 | చౌహాన్ రాంప్రసాద్ | సంగారెడ్డి |
| 80 | 102613066 | ఆయెలి ప్రవీణ్ గౌడ్ | హైదరాబాద్ | 187 | 107614219 | మాదాసు రాజేంధర్ | మోతేజి |
| 81 | 107695111 | గౌలికర్ సాయినాథ్ | హైదరాబాద్ | 188 | 105845936 | పన్నిగారి అమృత్ | సంగారెడ్డి |
| 82 | 106787656 | రేగూరి వంశీ కృష్ణ | రేకుర్తి | 189 | 105781744 | సారా దుర్గయ్య | సంగారెడ్డి |
| 83 | 106521631 | మెట్టు అరిహంత్ రెడ్డి | హైదరాబాద్ | 190 | 104715317 | ముఖీం పాషా | సంగారెడ్డి |
| 84 | 101486919 | నూర్జహాన్ | హైదరాబాద్ | 191 | 104141723 | షేక్ ఫయాజ్ | సంగారెడ్డి |
| 85 | 104405845 | రహల్లా | వరంగల్ | 192 | 104311945 | పత్రి పుణ్యదాసు | సంగారెడ్డి |
| 86 | 104486011 | పెంతల దిలీప్ | వరంగల్ | 193 | 103857762 | చౌడేకరి యాదగిరి | సంగారెడ్డి |
| 87 | 107625747 | మహమ్మద్ హమీద్ ఉద్దీన్ | హైదరాబాద్ | 194 | 105391017 | రచన బతికే | భూపాలపల్లి |
| 88 | 101365584 | ఎస్ శ్రీదేవి | హైదరాబాద్ | 195 | 103313742 | కండ్లగోగు చంద్రయ్య | భూపాలపల్లి |
| 89 | 103486660 | బచ్చు సందీప్ కుమార్ | వరంగల్ | 196 | 105252835 | గమణి సంజీవులు | సంగారెడ్డి |
| 90 | 105278653 | సైదా నసీమ్ ఉన్నిసా | రేకుర్తి | 197 | 104718043 | బుడేగే సతీష్ | ఖమ్మం |
| 91 | 101927181 | మలుగు మమత | వరంగల్ | 198 | 104428722 | గోగెల వేణు | ఖమ్మం |
| 92 | 027217348 | షెహజాద్ ఇక్బాల్ అలీ ధనాని | హైదరాబాద్ | 199 | 102695209 | తాంవాడ అరుణ కుమారి | బేగంపేట |
| 93 | 102800190 | మిరియానం సాయికుమార్ | హైదరాబాద్ | 200 | 106105032 | గూడెపు మంగ | భూపాలపల్లి |
| 94 | 102751845 | బోరిగం శారద | వరంగల్ | 201 | 103451117 | జ్యోతి ప్రకాష్ సమల్ | జడ్చర్ల |
| 95 | 107296284 | మురహరి అనిత | వరంగల్ | 202 | 105720561 | ఇస్లావత్ నరేష్ | ఖమ్మం |
| 96 | 107539567 | ఆవులగడ్డ దినేష్ యాదవ్ | హైదరాబాద్ | 203 | 104323674 | సిరిగిరి జానీ | ఖమ్మం |
| 97 | 100789822 | మన్నేరి సరోజిని మంజుషా | హైదరాబాద్ | 204 | 104151773 | మహ్మద్ షభానా | నర్సాపూర్ |
| 98 | 105034780 | అరబటి రవీందర్ | వరంగల్ | 205 | 105144593 | బడిమి వేదప్రకాష్ | జడ్చర్ల |
| 99 | 105738738 | ఉప్పల స్నేహ | రేకుర్తి | 206 | 104261033 | బోదాసు లక్ష్మి | నర్సాపూర్ |
| 100 | 102610109 | అన్నం శ్రవణ్ | రేకుర్తి | 207 | 105052807 | పసరగొండ రవి | వరంగల్ |
| 101 | 102792392 | వడ్డి శ్రవణ్ | హైదరాబాద్ | 208 | 103948564 | కుచని లావణ్య | పాంగ్రా |
| 102 | 104796545 | రాచమడుగు వేణుమహేశ్వర్ | రేకుర్తి | 209 | 102921326 | సొల్లేటి మహేందర్ | రంగారెడ్డి |
| 103 | 102136013 | రావుల మీనా | వరంగల్ | 210 | 102637234 | గంగుల సతీష్ కుమార్ | కరీంనగర్ |
| 104 | 106364835 | మహ్మద్ మజారుద్దీన్ | వరంగల్ | 211 | 104538739 | మైనంపాటి ప్రదీప్ రెడ్డి | సూర్యాపేట |
| 105 | 103074308 | చిన్నోళ్ల సుష్మ | హైదరాబాద్ | 212 | 102675416 | జాటోత్ రాజ్ కుమార్ | భూపాలపల్లి |
| 106 | 103184516 | గంగధారి నవీన్ | కరీంనగర్ | 213 | 102565087 | బానోత్ రాజేష్ నాయక్ | భూపాలపల్లి |
| 107 | 100452682 | కాలే నవీన్ కుమార్ | హైదరాబాద్ | | | | |

ఈ ప్రచురణ ద్వారా, సంబంధిత రుణగ్రహీతలు/ప్లెడ్జర్‌లకు ఇందుమూలంగా చివరి నోటీసు ఇవ్వబడింది మరియు రీకాల్ చేయబడిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది, వడ్డీ మరియు అన్ని ఛార్జీలతో వెంటనే లేదా ఏ విధంగానైనా షెడ్యూల్ చేయబడిన వేలం తేదీకి ముందుగా చెల్లించవచ్చు లేదా ఏ విధంగానైనా విఫలమైతే ఆభరణాలు వేలం వేయబడతాయి. షెడ్యూల్ చేయబడిన వేలం తేదీలో అత్యధిక బిడ్డర్‌కు వేలం వేయబడని వస్తువులు తదుపరి నోటీసు లేకుండా మరే ఇతర రోజు(ల)లో వేలం వేయబడతాయి. వేలంలో పాల్గొనడం మరియు బిడ్‌ల అంగీకారం DCB బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది. వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది", "అక్కడ ఏముంటే అది"** మరియు **"నో రికోర్స్ బేసిస్"** మరియు ఆభరణాలు లేదా వాటి వేలానికి సంబంధించిన ఏవైనా క్లెయిమ్‌లు, వివాదాలు, అభ్యంతరాలకు DCB బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు. **బిడ్డర్లు వేలంలో పాల్గొనడానికి, వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం దయచేసి** **https://egold.auctiontiger.net**ని సందర్శించవచ్చు.

**ప్రదేశం: తెలంగాణ** — సం/-**అధీకృత అధికారి,**
**తేదీ: 13-09-2025** — DCB బ్యాంక్ లిమిటెడ్

## నీటితో చేసే గోరువెచ్చని పానీయాలతో బరువు తగ్గుతారా?



గోరు వెచ్చని నీటితో చేసే పలు పానీయాలు తాగితే బరువు సులభంగా తగ్గుతారని అనేక మంది భావిస్తుంటారు. అయితే, ఇది పూర్తిగా నిజంగా కాదని నిపుణులు చెబుతున్నారు. కెలొరీల ఖర్చే బరువు తగ్గేందుకు ప్రధానమైన సూత్రమని చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో అనేక మంది బరువు తగ్గడం గురించి మాట్లాడుకుంటున్నారు. జీవనశైలిలో మార్పులు, డైట్‌లు వంటి వాటి గురించి చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో అనేక మంది గోరువెచ్చని నీటితో చేసే పుదీనా వాటర్, లవంగాల వాటర్ తదితరాలు అద్భుతాలు చేస్తాయని కూడా చెబుతున్నారు. మరి ఇందులో నిజమెంత అనే ప్రశ్నకు వైద్యులు సవివరమైన సమాధానమే ఇస్తున్నారు.నిపుణులు చెప్పే దాని ప్రకారం, గోరువెచ్చని నీటితో చేసే రకరకాల డ్రింక్స్‌లో కొవ్వు కరిగించే గుణాలు ఏవీ ఉండవట. అయితే, ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగితే మాత్రం జీర్ణవ్యవస్థ ప్రక్షాళన అవుతుంది. విషతుల్యాలన్నీ తొలగపోయి మరింత ఆరోగ్యవంతంగా మారుతుంది. ఇది బరువు తగ్గాలనుకునే వారికి లాభిస్తుంది

## ఘనం.. పీవీ వనం



తీయని పండ్లు ఎన్నో ఉన్నాయి. ఆ తీయని పండ్లలో సీతాఫలానికి సాటి రాగల ఫలం మరోటి లేదు. సీతాఫలం తీపిలో రారాజు. సీతాఫల చెట్టు తెలంగాణలో అన్నిచోట్లా కనిపిస్తుంది. అత్యల్ప వర్షపాతం ఉండే భూముల్లో సీతాఫల మొక్కలు సహజంగానే పెరుగుతాయి. ఇది చిన్న వృక్షం. వర్షాకాలంలో కాయడం మొదలవుతుంది. దసరా, దీపావళి వరకు కాస్తాయి. సంవత్సరంలో మూడు నెలలు మాత్రమే సీతాఫలాలు దొరుకుతాయి. సీతాఫలం లేత ఆకుపచ్చ రంగులో బొడిపెలతో గుండ్రంగా ఉంటుంది. తెల్లని గుజ్జులో అనేక విత్తనాలుంటాయి. అత్యంత తీయనైన సీతాఫలాన్ని గింజలు మింగకుండా తినడం ఓ కళ. పీవీ వనంలో సీతాఫలం, రామ సీతాఫలం, లక్ష్మణ సీతాఫలంతోపాటు సోర్ ఫ్రూట్ అని పిలిచే ఇంకోరకం ఔషధ సీతాఫల చెట్టు కూడా ఉంది.ఓ క్యాన్సర్ రోగి కోసం తెప్పించిన సోర్‌ఫ్రూట్ గింజల్లో ఒకటి ఇక్కడ మొలిచింది. అది ఈ మధ్యే కాస్తున్నది. తొక్క ముళ్లలా ఉంది. లోపలి గింజలు కూడా సీతాఫలం గింజల్లాగే ఉన్నాయి. వాసన కూడా అలాగే ఉంది. రుచి మాత్రం తీపిలో చింతపులుపు కలిసినట్టుగా ఉంటుంది. రామసీతాఫలం తొక్క బొడిపెలుగా ఉన్నా గరుకుగా ఉండకుండా, గళ్ల గీతలు ఉంటాయి. గింజలు తక్కువగా ఉండి, రుచి అతి మధురంగా ఉంటుంది. సీతాఫల చెట్లు దేశమంతటా ప్రకృతిసిద్ధంగా పెరుగుతాయి. శ్రీకాకుళం ప్రాంతం సీతాఫలాలకు ప్రసిద్ధి. మన దేశంలో సీతాఫలాన్ని వాణిజ్య పంటగా పెంచుతున్నారు. రైతులకు ఇది లాభదాయకమైన పంట.ఈ మధ్య సీతాఫలాలతో స్వీట్లు, జెల్లీలు, ఐస్‌క్రీమ్‌లు, జామ్‌లు మార్కెట్లోకి వస్తున్నాయి.

# విద్యార్థీ.. విజయీభవ!

**పండగలు వస్తున్నాయంటే కొత్త దుస్తులు ఎంత మామూలో.. పరీక్షలు వస్తున్నాయంటే భయం, ఒత్తిడి, ఆందోళన అంతే సర్వ సాధారణం. మార్చి వస్తున్నదంటే నూటికి తొంభై మంది విద్యార్థుల్లో బెరుకు బయల్దేరుతుంది. పరీక్ష తేదీ దగ్గర పడుతున్న కొద్దీ వణుకు. నిద్ర పట్టదు, భోజనం సహించదు, బుర్ర నిండా పిచ్చి పిచ్చి ఆలోచనలు,మనసులో ఓటమి భయం. వీటన్నిటికీ ఒకే కారణం.. పరీక్షా సమయం. ఈ ఒత్తిడిని చిత్తు చేయడం ఎలాగో తెలుసుకుంటే విద్యార్థిదే విజయం.**



పరీక్ష అనేది విద్యార్థికి ఓ పాజిటివ్ సవాల్. దాని గురించి నెగెటివ్‌గా ఆలోచిస్తే తీవ్రమైన సమస్య, కత్తి మీద సాము, ఏటికి ఎదురీదినంత కష్టం. పాజిటివ్‌గా ఆలోచిస్తే ఓ నిచ్చెన మెట్టు. చేయి పట్టుకొని ఒక్కొక్క మెట్టు ఎక్కించే మిత్రుడిలా కనిపిస్తుంది. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి తీసుకెళ్తుంది. అందుకే పరీక్షలను పాజిటివ్‌గానే తీసుకోవాలి, పాజిటివ్‌గానే ఎదుర్కోవాలి. ఆధునిక జీవితంలోని ప్రతి కోణంలో ఏదో ఒక రూపంలో ఎంతో కొంత ఒత్తిడి ఉండే తీరుతుంది. తట్టుకోవడం నేర్చుకోవాలి, పాజిటివ్‌గా మార్చుకునే ప్రయత్నం చేయాలి. మంచి మార్కులు రావేమో అన్న నెగెటివ్ థింకింగ్‌ను, మంచి మార్కులు తెచ్చుకోగలను అనే పాజిటివ్ ఆలోచనగా మార్చాలి.

### కొంచెం ఒత్తిడి మంచిదే..

ఒత్తిడిని దెయ్యం లాగానో, భూతం లాగానో ఊహించుకోకూడదు. టీవీ ప్రకటనలో 'మరక మంచిదే' అన్నట్టు అలాగే ఒత్తిడి కూడా ఓ కోణంలో మంచిదే. విద్యార్థులు పరీక్షలు రాయటానికి, వారి సామర్థ్యాన్ని వెలికి తీయడానికి ఓ మోస్తరు ఒత్తిడి అవసరమే. దీన్ని యూ స్ట్రెస్ అంటారు. ఈ కొద్దిపాటి ఒత్తిడి కూడా లేకపోతే విద్యార్థుల్లో ప్రేరణ కలగదు. దీని మోతాదు మించితేనే సమస్య మొదలవుతుంది.

### రివిజన్ ఇలా..

చదివింది బాగా గుర్తు పెట్టుకోవాలన్నా, పరీక్షల్లో విజయం సాధించాలన్నా రివిజన్ చాలా ముఖ్యం. చాలామంది విద్యార్థులు రివిజన్ అంటే అంతకుముందు చదివిన దాన్ని మళ్లీ చదవడం అనే పొరపాటు అభిప్రాయంతో ఉంటారు. రివిజన్ అంటే అసలు అర్థం, మెదడులో అప్పటికే నిల్వ ఉన్న సమాచారాన్ని దృశ్య రూపంలో గుర్తు తెచ్చుకోవడం. ఓ క్రమపద్ధతిలో రివిజన్ చేయడం ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. మొదటి రివిజన్ గంటలోపు, రెండో రివిజన్ 24 గంటల లోపు, మూడో రివిజన్ ఒక వారం లోపు, నాలుగో రివిజన్ నెల రోజుల లోపు చేస్తే ఆ సమాచారం అంతా లాంగ్ టర్మ్ మెమరీలోకి వెళ్తుంది. రాసేటప్పుడు చక్కగా గుర్తుకొస్తుంది.

### పరీక్ష ముందు రోజు..

పరీక్షల ఒత్తిడి ఎదుర్కోవడానికి కొంత మానసిక సన్నద్ధత అవసరం. విద్యార్థికి ఏ లెక్కలో, ఫిజిక్స్, బయాలజీలో శత్రువులు కాదు. పరీక్షలంటే ఉండే భయమే అసలైన శత్రువు. కొన్ని నియమాలు పాటించడం ద్వారా ఆ భయాన్ని తరిమికొట్టొచ్చు.
శారీరకంగానూ, మానసికంగాను ఉత్సాహంగా ఉండాలంటే రోజూ 10 నిమిషాల వ్యాయామం తప్పనిసరి. జాకబ్‌సన్ రిలాక్సేషన్, డీప్ బ్రీత్ ఎక్సర్‌సైజెస్, విజువలైజేషన్ మొదలైనవి ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపకరిస్తాయి. వీటిలో ఏదో ఒకటి సాధన చేయటం మంచిది.
పరీక్ష ముందురోజు ప్రశాంతంగా నిద్రపోయి శరీరాన్ని, మనసును రిలాక్స్ చేసుకోండి. రేపటి పరీక్షలు చక్కగా రాసినట్టు ఊహిస్తూ నిద్రలోకి జారుకోండి. మీ సబ్ కాన్షస్ మైండ్ మిమ్మల్ని పరీక్షకు సిద్ధం చేస్తుంది.

### పరీక్ష రోజు..

పరీక్ష సమయంలో మితాహారం మంచిది. పరీక్షకు రెండు గంటల ముందు తక్కువ మోతాదులో తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోండి.పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు అరటిపండు తినండి. మెదడుకు కావాల్సిన గ్లూకోజ్ అందుతుంది. పరీక్షకు 15 నిమిషాల ముందు బబుల్ గమ్ నమలండి. దీంతో మెదడు ఉత్తేజితమవుతుంది. హాల్లోకి వెళ్లే ముందు బబుల్ గమ్ ఊసేయండి. పరీక్షా కేంద్రానికి అరగంట ముందు చేరండి. కేంద్రం మొత్తం కలియ తిరగండి. ఇలా చేయడం ద్వారా ఆ ప్రదేశం కొత్తది అనే భావన మీ మనసు నుంచి పోతుంది. ధైర్యం పెరుగుతుంది.

### పరీక్ష హాలులో..

పరీక్ష హాల్లో కూర్చున్న తర్వాత మనసు చలించకుండా స్థిరంగా ఉంచుకోండి. బొడ్డు కింది భాగంలో మీ సెంటర్ ఆఫ్ గ్రావిటీ ఉంటుంది, దానిపై అటెన్షన్ ఉంచండి. దీంతో శరీరానికి స్థిరత్వం వస్తుంది. మనసు కూడా స్థిరంగా ఉంటుంది.
పరీక్ష హాలులో మీ చుట్టుపక్కల ఉన్నవారిని విచిత్ర వేషధారణలో ఊహించండి. వారి ముఖాలను ఫన్నీగా ఊహించుకోండి. మీలో మీరు నవ్వుకోండి. దీంతో మీ బాడీలో ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి, మనసును తేలిక పరుస్తాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి.
ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే సునిశితంగా పరిశీలించండి. ఏ సమాధానం రాయడానికి ఎంత సమయం కావాలో ముందుగానే నిర్ణయించుకోండి. రాసిన సమాధానాలు చెక్ చేసుకోడానికి పది నిమిషాలు మిగిలేటట్టుగా ప్లాన్ చేసుకోండి.
ప్రతి అరగంటకు ఓ నిమిషంపాటు విరామం తీసుకోండి. నెమ్మదిగా, బలంగా గాలి పీల్చి వదలటం ద్వారా మీ మెదడుకు ఆక్సిజన్‌ని అందించండి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మధ్య మధ్యలో కొంచెం మంచినీళ్లు తాగుతూ ఉండండి. మీ బాడీ డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది.

### పరీక్ష తర్వాత..

పరీక్ష రాసిన తర్వాత హాల్ నుంచి బయటికి వచ్చి తోటి విద్యార్థులతో చర్చించడం మంచిది కాదు. మీరు రాసిన జవాబు తప్పు అని ఎవరైనా అంటే ఆత్మవిశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉంటుంది. దాని ప్రభావం మర్నాటి పరీక్షపై పడే ప్రమాదం ఉంటుంది. ఎవరితోనూ రాసిన పరీక్ష గురించి చర్చించవద్దు. అది ఏ విధంగానూ లాభం చేకూర్చదు. మరుసటి రోజు రాయాల్సిన పరీక్షపై ఫోకస్ చేయడి. ఒక సూర్య కిరణం ఏదీ సాధించలేదు. భూతద్దం వేల, లక్షల కిరణాలు ఏకం చేసి కాగితాన్ని కాల్చేయగలుగుతుంది. అదీ ఫోకస్‌కు ఉన్న శక్తి. ప్రతి విద్యార్థి అంతే ఫోకస్‌తో, తన భయాలను, అపోహలను బుగ్గి చేసి ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాల్లో అడుగుపెడితే విజేతగా నిలవడం ఖాయం. విద్యార్థీ.. జయీభవ.. విజయీభవ!

## చిగురు కొమ్మలు కావివి చిత్రాల జీవులు!



**పువ్వుల్లో దాగున్న పళ్లూ, సీతాకోక ఒళ్లూ నిజంగా అతిశయాలే. అంతకు ఎంత మాత్రమూ తీసిపోని అతిశయాలు ఈ జీవులు. ఎందుకంటే ఒంటి మీద లేలేత చిగుళ్లు మొలిచినట్టు, చిట్టి రెమ్మలు, తీగలూ పారినట్టు కనిపిస్తాయి ఈ ప్రాణులు. వీటిలో సంద్రంలో ఉండే సిత్రం ఒకటైతే చెట్టు కొమ్మల్లో రెమ్మల్లా కలిసిపోయేవి మరో రకం. ఎంత వింత ఇంత జీవులో అని పాడుకునేలా ఎన్నో విశేషాలుఉన్నాయి వీటిలో! తెలుసుకుందాం పదండి..**

### మగవే కంటాయి..


ఈ జీవిని చూడండి ఏదో కొమ్మలు, ఆకుల మధ్య దూరి చూస్తున్నట్టు కనిపిస్తుంది కదూ! కానీ ఆ ఆకులూ, చిగుళ్లలా కనిపిస్తున్నదీ దాని శరీరమే. దీని పేరు 'లీఫీ సీ డ్రాగన్'. బొమ్మల్లో మనకు కనిపించే డ్రాగన్‌లాంటి ఆకారంలో ఉండే సముద్రజీవి అన్నమాట. సీ హార్స్‌గా మనం పిలిచే నీటి గుర్రాల జాతికి చెందినది. ఈ జీవుల రూపమే కాదు, పుట్టుకా విచిత్రమే. ఇందులో మగవే పిల్లల్ని కంటాయి. జట్టుకట్టే ముందు రెండూ కలిసి అందమైన నృత్యం చేస్తాయి. ముఖ్యంగా సాయంత్రాలు ఇలా ఒకదాన్ని మరొకటి అనుకరిస్తూ డ్యాన్స్ చేస్తాయి. రెండిటికీ సమన్వయం కుదిరితే ఆడ సీ డ్రాగన్ గులాబీ రంగులో ఉండే వందా రెండు వందల గుడ్లను మగ దానికి బదిలీ చేస్తుంది.
వీటిలో మగ వాటికి తోక అడుగు భాగంలో 'బ్రూడ్ ప్యాచ్'గా పిలిచే ప్రత్యేక నిర్మాణం ఉంటుంది. ఆడ డ్రాగన్ బదిలీ చేసిన గుడ్లు దీనికి అతుక్కుంటాయి. దాని ద్వారానే వాటికి ఆక్సిజన్ అందుతుంది. ఈ బ్రూడ్ ప్యాచ్‌లాంటి నిర్మాణంలోనే అవి ఫలదీకరణం చెందుతాయి. నాలుగైదు వారాల తర్వాత మగవే గుడ్డు నుంచి పిల్లల్ని బయటికి వచ్చేలా చేస్తాయి. ఇక, వీటి శరీరం చుట్టూ ఉన్న ఆకుల్లాంటి నిర్మాణాలు వాటి రక్షణ కోసమన్నమాట. నీళ్లలోని మొక్కలు, నాచులో కలిసిపోయేలా ఈ చిగుళ్లలాంటి వాటి రంగులను మార్చుకోగలవు కూడా. పెద్దగా ఈత రాని ఇవి అలా శత్రువుల నుంచి తప్పించుకుంటూ జీవిస్తాయి. ఇంతకీ, ఇవి ఆస్ట్రేలియా పడమర, దక్షిణ ప్రాంతాల్లోని సముద్రాల్లో ఉంటాయి. అంతేకాదు, ఈ జీవి దక్షిణ ఆస్ట్రేలియా ప్రాంతానికి సాగర చిహ్నం (మెరైన్ ఎంబ్లమ్) కూడా!

### తీగలో తీగనై..

తాము నివసించే పరిసరాల్లో కలిసిపోయి తమని తాము కాపాడుకుంటూ, ఆహారాన్ని సంపాదించుకునేలా చిత్రమైన రూపాల్లో ఉంటాయి కొన్ని జీవులు. వాటిలో ఒకటే 'లైకెన్ కేటిడిడ్'. మిడతల జాతికి చెందిన ఇవి లేత ముదురు ఆకుపచ్చ రంగుల్లో సన్నటి దారాల్లా ఉండే తీగల గుంపుగా కనిపించే లైకెన్ అనే ఒక రకం మొక్కల్లాంటి వాటి మీద జీవిస్తాయి. లైకెన్ శిలీంధ్రం, శైవలాల కలయిక వల్ల ఏర్పడ్డ మొక్కను పోలిన నిర్మాణం. అయితే దీని ఆధారంగానే బతికే కేటిడిడ్‌లు అందులో కలిసిపోయేలా అచ్చం అవే రంగుల్లో ఉంటాయి. అంతేకాదు ఈ తీగలను పోలి ఉండేలా దీని కాళ్లు శరీరం నుంచి సన్నటి తీగల్లాంటి నిర్మాణాలూ పొడుచుకు వచ్చినట్టు ఉంటాయి. దీంతో లైకెన్ మీద ఇది నిలుచున్నా, నడిచినా అసలక్కడ ఒక కీటకం ఉంది అన్న విషయాన్ని గుర్తించడమే కష్టం. కావాలంటే ఫొటో చూడండి, అందులో మిడతను కనిపెట్టడానికి ఎవరికైనా సమయం పడుతుంది.

### గొల్లభామ చిగురించింది

పచ్చటి, ఎండుటాకుల్లా ఉండే గొల్లభామలను మన దగ్గర చూస్తుంటాం కదా! అదిగో అదే జాతికి చెందింది ఈ చిత్రంలో కనిపిస్తున్న పురుగు. దీన్ని డ్రాగన్ మాంటిస్ అని పిలుస్తారు. స్టెనోఫైలా లాబివర్టెక్స్ దీని శాస్త్రీయ నామం. అచ్చం చిన్న చెట్టు రెమ్మలా ఉండి, అక్కడక్కడా చిగుళ్లు, ఆకులు వచ్చినట్టు కనిపించే శరీరం దీని ప్రత్యేకత. ఒక జీవి తనను తాను కాపాడుకోవడానికి ఎన్ని రకాల పరిణామాలు చెందుతుంది అన్నదానికి దీన్ని చక్కని ఉదాహరణగా చెప్పొచ్చు అంటారు శాస్త్రవేత్తలు. ఇవి ఎక్కువగా పెరు, ఈక్వెడార్‌లాంటి దేశాలతోపాటు ఆగ్నేయ ఆసియా దేశాల్లోని వర్షారణ్యాల్లో, అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో కనిపిస్తాయి. మన గొల్లభామల్లాగే ఇవి కూడా హానికరమైనవి కావు. దీన్ని చూస్తుంటే గొల్లభామ కొత్త చిగుళ్లు వేసినట్టు ఉంది కదూ!





## గోరంత అందం..

అందం అంటే.. ఇందువదనం కనువిందు చేయడం ఒకటే కాదు.. కేశాలు మొదలుకొని కాలి గోళ్ల వరకూ.. అన్నిటి మీదా శ్రద్ధ పెట్టాల్సిందే. ముఖ్యంగా.. చేతిగోళ్లను మకుటాల్లా తీర్చిదిద్దుకుంటే.. కనిపించే తీరే వేరుగా ఉంటుంది. అయితే, బయటినుంచి ఎన్ని నెయిల్ పాలిష్‌లు రాసినా.. కొందరి గోళ్లు మాత్రం పెళుసుగా, విరిగినట్లు కనిపిస్తాయి. శరీరంలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర సూక్ష్మపోషకాల లోపం ఉన్నప్పుడే.. ఇలాంటి సమస్యలు ఎదురవుతాయి. సమతుల పోషకాహారాన్ని తీసుకున్నప్పుడే.. గోళ్లు బలంగా, ఆరోగ్యంగా తయారవుతాయి.యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే పాలకూర, బ్రొకోలి లాంటి ఆకుపచ్చని ఆహారాన్ని తీసుకుంటే.. గోళ్లు ఆరోగ్యకరంగా పెరుగుతాయి. వీటిలో లభించే ఐరన్, ఫోలేట్, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి.. గోళ్లు విరిగిపోకుండా కాపాడతాయి. ఇక చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది గోళ్ల ఆరోగ్యంలో కీలకపాత్ర పోషిస్తుంది. సాల్మన్ చేపలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల.. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రొటీన్, విటమిన్ డి, సెలీనియంతోపాటు అనేక ఇతర సూక్ష్మపోషకాలు శరీరానికి అందుతాయి. ఇవి గోళ్లు విరిగిపోకుండా, పగుళ్లు రాకుండా చూస్తాయి. గోళ్ల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.అవకాడోలో విటమిన్ ఇ, విటమిన్ బి, ఫోలేట్‌తోపాటు అనేక సూపర్ న్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి గోళ్ల ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. అవకాడోలో ఉండే విటమిన్ ఇ.. గోళ్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. గోళ్లకు సహజమైన మెరుపును అందిస్తుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు.. గోళ్లను నిరంతరం తేమగా ఉంచడంలో సాయపడతాయి.గోళ్లను బలోపేతం చేసే రాగి, జింక్ వంటి సూక్ష్మపోషకాలు, మాంగనీస్, విటమిన్ బి6, విటమిన్ ఇ, బి-కాంప్లెక్స్ వంటి విటమిన్లు పొద్దుతిరుగుడు విత్తనాల్లో పుష్కలంగా లభిస్తాయి. బలహీనమైన, పెళుసు గోళ్లతో బాధపడేవారు.. వీటిని తరచుగా తీసుకుంటే మంచిది.

# విజేతలకు అభినందనలు

ఎంఎస్ కళాశాల సీఈవో యస్‌యస్ రావు



కోదాడ సెప్టెంబర్ 12 (సాక్ష్యం ) శ్రీ సత్య సాయి సేవా సంస్థ వారు వర్తమానంలో మన నడవడిక మన భవిష్యత్ ను నిర్ణయిస్తుంది అనే అంశం మీద యం యస్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం లో యస్ కె ఖతీజా, ,యస్ కె తస్లీమ్,యస్ కె షఫీయుల్ రెహమాన్, తెలుగు మాధ్యమం లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం సాధించిన యు.మహాలక్ష్మి, యస్ భార్గవి,యు. ప్రశాంతిలను కళాశాల సీ ఈ వో యస్ యస్ రావు, ప్రిన్సిపాల్ ప్రసాద్ లు అభినందించారు. వారికి బహుమతులు అందించి స్వీట్స్ అందజేశారు. అధ్యాపకులు ఐనుద్దీన్,విజయ భాస్కర్, మణి, సునీత, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మార్కెట్ యార్డ్

# కమర్షియల్ షాపుల బహిరంగ వేలం



చౌటుప్పల్ సెప్టెంబర్ 12 (సాక్షం) చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు భాగంలో ఉన్న కమర్షియల్ షాపులకు బహిరంగ వేలంపాటకు ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన, జిల్లా మార్కెటింగ్ అధికారి ఏ సభిత సమక్షంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో షాప్ నెంబర్ 1, కర్నాటి నరేష్ రూ.12,100లకు వేలంపాటలో దక్కించుకున్నారు. షాప్ నెంబర్ 2, వంగురి పార్వతమ్మ రూ.12,500లకు, షాప్ నెంబర్ 3, దేశట్ల శ్రీనివాస్ రూ.10,100లకు, షాప్ నెంబర్ 4, బానోతు రవి కుమార్ రూ.12,100లకు, షాప్ నెంబర్ 5, కాసోజు శ్రీకాంత్ రూ.12,150లకు, షాప్ నెంబర్ 6, కాసోజు గోవర్ధన్ రూ.11,000లకు వేలం పాటలో షాప్ లు పొందారు. ఈ కార్యక్రమములో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు గౌస్ ఖాన్, బోయ వెంకటేష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మోజిగూడెంలో ఉచిత వైద్య శిబిరం



చౌటుప్పల్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం) చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జువ్వి నరసింహ హాజరయ్యారు. గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో భాగంగా బీపీ, షుగర్ లతో పాటు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులకు వైద్యం చేయించుకున్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేసిన కామినేని వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కామినేని హాస్పిటల్ సూపర్ వైజర్ బాలకృష్ణ, వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం





చౌటుప్పల్ సెప్టెంబర్ 12 (సాక్షం) బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎన్నికైన మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ కాసు వెంకటేశంలను చౌటుప్పల మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవులు చేపట్టడం పట్ల శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కాయితి రమేష్ గౌడ్, గడ్డం నరసింహ, మునగాల తిరుపతిరెడ్డి, పాలకూర్ల జంగయ్య గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, దుర్గ కృష్ణ, కట్ట కృష్ణ పోట్లబతిని బాలరత్నం, నూనె సహదేవ్, పబ్బతి శేఖర్ గౌడ్, ఎన్నంపల్లి శ్రీకాంత్ రెడ్డి, బత్తుల కృష్ణ, మునుకుంట్ల వెంకటేశం గౌడ్, కొయ్యడ స్వామి గౌడ్, ఊర సృజన్, అల్మాస్ పేట గౌతమ్, బొంగు వెంకటేశం గౌడ్, వెంకటరమణ గౌడ్, చౌట రవీందర్ గౌడ్, బాతరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





కోదాడ సెప్టెంబర్ 12 (సాక్ష్యం) టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పార సీతయ్య జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్నారని వారు అన్నారు అదేవిధంగా క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక ఉత్తం పద్మావతి నగర్ కమిటీ సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు బాల్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్, చిలుకూరు మండల అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పింద్రాసి హనుమంతరావు, పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ,అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్స్ సైదా నాయక్, వీరారెడ్డి, సూర్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడపల్లి స్టాలిన్, సన్నీరు మురళి ,యాకూబ్ తుమాటి నాగిరెడ్డి ఎస్కే షరీఫ్ ఘన అశోక్ సత్యం గౌడ్ శేఖర్ భాగ్యరాజ్ ,వాడపల్లి గౌతం, బాలాజీ నాయక్, గోపి,సతీష్ కొంపెల్లి మంగయ్య వంగవీటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దినోత్సవం





వరంగల్ సెప్టెంబర్ 12( సాక్ష్యం న్యూస్ ): వరంగల్ దేశాయి పేటలోని సికేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఏసీ సెమినార్ హాల్లో ఆధునిక హిందీ భాషకు బాధ్యుడైన భరతేంద్ హరిచంద్ర చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశ భిన్న సంస్కృతులకు , బిన్న భాషలకు నిలయమని తెలిపారు. దేశంలో వివిధ రకాల భాషలు ఉన్నప్పటికీ హిందీ జాతీయ అధికార భాష గా గుర్తించబడింది అని తెలిపారు. హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించిన హిందీ విభాగం అధ్యాపకులను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఎల్.వి. వరప్రసాదరావు మాట్లాడుతూ హిందీ భాష ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి ఇది దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా ఉపయోగపడుతుందని తెలిపారు. హిందీ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ జయంతి మాట్లాడుతూ హిందీ భాష ప్రాధాన్యత గురించి వివరించారు. పలువురు విద్యార్థులు హిందీ కవితలు చదివి వినిపించారు. అనంతరం డాక్టర్ జయంతి రాసిన ' కృష్ణ అగ్నిహోత్రి కి కహానీ హో కి సామాజిక చేతన 'అనే పరిశోధక గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. వి జయపాల్ రెడ్డి, డాక్టర్ ఎస్ కే ఆయేషా, కెప్టెన్ డాక్టర్ పి .సతీష్ కుమార్, లైబ్రేరియన్ ఎస్ .అనిల్ కుమార్, సూపరిండెంట్ జీ. శ్రీనివాస్, అతిధి అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థల అక్రమణ - చోద్యం చూస్తున్న అధికారులు



ఖానాపురం సెప్టెంబర్ 12( సాక్ష్యం న్యూస్ ) : ఖానాపురం మండల కేంద్రంలోని బీఎస్ ఎన్ ఎల్ టవర్ ఆఫీస్ ముందు డబ్బాతో రేకుల షెడ్డు వేసి ప్రభుత్వ భూమిని అక్రమించిన అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఖానాపురం మండల ప్రభుత్వ కార్యాలయ సమీపంలో బీఎస్ ఎన్ ఎల్ పూర్వపు ఆఫిస్ ముందు కొంత మంది డబ్బాలు పెట్టి అక్రమించారన్నారు. డబ్బాలు శిథిలావస్థకు చేరుకోగా వాటి ముందున్న రేకుల షెడ్డు ప్రమాధ భరితంగా మారాయి.రహదారికి అతి సమీపంగా ఉండడంతో వాహనాదారులకు ప్రమాదం పోంచి ఉందని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు వైపుగా మూడు గ్రామాలు రాగంపేట కొత్తూరు రంగాపూర్ కు వివిధ పనుల నిమిత్తం మండలంలోని అన్ని ఆఫీసులకు వెళ్లే వారికి రేకులు అడ్డంగా ప్రమాధభరతంగా ఉన్నాయి. ప్రధానమైన మార్గానికి అంచునే అత్యంత ప్రమాదకరంగా ఉన్న రేకుల్ని చూస్తూ చుట్టూ ఉన్న ప్రభుత్వ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని పలువురిని విమర్శించారు. ఇంత యదేచ్ఛగా ప్రభుత్వ అధికారుల ముందే ఆక్రమించడం ఎంతవరకు సమంజసం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎదురుగా ఏదైనా భారీ వాహనం వస్తే పక్కకు వెళ్ళరాకుండా ఎక్కడ ప్రమాదానికి గురి కావాల్సి వస్తుందని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.స్కూలు పిల్లల బస్సులకు అతి ప్రమాదం పొంచి ఉంది. పొరపాటున స్కూల్ బస్సులోని పిల్లలు చేతులు తల ఒంటి భాగాలు పిల్లలు బయటికి పెడితే రేకులు ఎక్కడ గాయాల పాలు చేస్తాయని వాహన డ్రైవర్లు అతి జాగ్రత్తగా రాకపోకలు సాగించవలసి వస్తుందన్నారు. గత పది సంవత్సరాల నుండి బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వారికీ ఎలాంటి రెంట్ చెల్లించకుండా వారి అనుమతి లేకుండా దర్జాగా రోడ్డు పక్కన ఆక్రమించుకున్నట్లు తెలిసింది.బిఎస్ ఎన్ ఎల్ నర్సంపేట ఎస్ డీఈ రవికుమార్ ను వివరణ అడగగా బిఎస్ఎన్ఎల్ వారి అనుమతులు లేకుండానే డబ్బాలు పెట్టుకోవడం జరిగిందని, ఉన్నతాధికారులకు తెలిపి వాటి తొలగించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మృతునికి నివాళులర్పించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో.బొజ్జ ముత్తయ్య పార్థ దేహానికి సందర్శించి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట మాజీ కౌన్సిలర్ భయ్యా భిక్షం, తుమ్మ సత్యం, సుంకరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ నూతన మండల ప్రత్యేక అధికారిగా శ్రీమన్నారాయణ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ నూతన మండల ప్రత్యేక



అధికారిగా శ్రీమన్నారాయణ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారికి శ ం బ. ా కా ం క్ష ల ం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏపీఓ భీమా సీనియర్ అసిస్టెంట్ జయ జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు సౌజన్య టైపిస్టు అరుణ టి ఏ లు నెహ్రూ సంతోష్ కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా మునీర్ చైతన్య ఆఫ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తారా ప్రభుత్వ కళాశాలలో దోస్తు ద్వారా డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు




సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్తు ద్వారా డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు ఈనెల 15 మరియు 16 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు దోస్తు ద్వారా తార ప్రభుత్వ కళాశాలలో వివిధ విభాగాలలో మిగిలిన సీట్లు అనగా బి.ఏ. తెలుగు మీడియంబీ బి.ఏ. పబ్లిక్ పాలసీ బి.బి.ఏ రిటైలింగ్ బి. సి.ఏ.బీ బీ.కాం. బీ.ఎఫ్. ఎస్.ఐ బీ.కాం. కంప్యూటర్ అప్లికేషన్స్ బీ.కాం. హెచ్ .ఆర్బీ బి.ఎస్.సి లైఫ్ సైన్సెస్ బి.ఎస్సి. ఫిజికల్ సైన్సెస్ మరియు బీ.ఎస్సీ. ఫార్మా కోర్సులలో మిగిలిన సీట్లకు ఈనెల 15 మరియు 16 తేదీలలో అనగా సోమ మరియు మంగళవారాలలో అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. దోస్తు ద్వారా నిర్వహించబడే ఈ స్పాట్ అడ్మిషన్లలో సీట్లు పొందిన వారికి ప్రభుత్వం యొక్క ఫీజు రియంబర్స్మెంట్ గాని, స్కాలర్షిప్ గాని వర్తించదని విద్యార్థులు దీనిని గమనించి ఆయా కోర్సులలో ప్రవేశం పొందాలని, ఆయా కోర్సులకు సంబంధించిన మొత్తము ఫీజులను విద్యార్థులే భరించవలసి ఉంటుందని తెలిపినారు. అడ్మిషన్ సమయములో విద్యార్థులు ఒరిజినల్ టి.సి. తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు ఒక సెట్ జిరాక్స్ కాపీలు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని రావలసి ఉంటుందని తెలిపినారు. దోస్తు ద్వారా అడ్మిషన్లకు ఇదే చివరి అవకాశమని ఇప్పటివరకు ఏ కళాశాలలో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని తెలిపినారు. ఏవైనా సందేహాలు ఉంటే 94410690 20 నెంబర్ను సంప్రదించాలని కోరినారు.

## అకాల వర్షానికి పంటలు నష్టపోయిన

# రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 12( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సుమారు 5000 ఎకరాల పంటను రైతులు తీరంగ నష్టపోయారని మరియు సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతాల రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి పంటకు ప్రతి ఎకరానికి 15,000 రూపాయల పంట నష్టపరియారాన్ని చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య వినతిపత్రం అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...నారాయణఖేడ్ నియోజకవర్గం లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు వరి, పత్తి పెసరు మినుము సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారిని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సీనియర్ నాయకులు నారాయణ తదితరులు ఉన్నారు.

# ఏచూరి ఆశయాలతో దేశంలో యువత కులమతాలకు అతీతంగా పోరాడాలి

– ఏచూరి స్ఫూర్తి తో యువత విద్యా వైద్యం కోసం పోరాడాలి

నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 12( సాక్ష్యం న్యూస్ ) సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సందర్భంగా నారాయణఖేడ్ సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని ఇతర దేశాల్లో ప్రజలు కమ్యూనిస్టు వైపు అడుగు లేస్తూ పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు మనదేశంలో కూడా భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు కావున ప్రజలపై ప్రభుత్వాలు వేస్తున్న భారం రాబోయే రోజుల్లో యువత జీవిత పరిణామాలు ఏంటని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే దేశం మారుతుందని అదే యువత నుండే ప్రారంభం కావాలని అన్నారు ఈ దేశంలో యువత దేశంలో పెరుగుతున్న కుల, మత



రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. కుల మతాలు ఏ ఒక్కరికి తిండి పెట్టవని కష్టపడితేనే తిండి దొరుకుతుందని కాబట్టి ముందుకు పోవాలి తప్ప కుల మతంతో కాదని అన్నారు ఈ దేశంలో యువత విద్య వైద్యంపై పోరాటాలు చేయాలని ఈ రోజుల్లో విద్యా వైద్యం లక్షల్లో కూడుకున్నద అది అందరికీ సమానంగా అందుతే ప్రజల బతుకులు మారుతాయని సంపాదించింది విద్య వైద్యానికే ఖర్చు చేస్తున్నారని కాబట్టి విద్యా వైద్యం ఉచితంగా ప్రభుత్వాలు ఇవ్వాల్సిందే అంటు ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ ఆయన ఆశల కోసం దేశ భవిష్యత్తు కోసం పాటు పాడాలని అన్నారు ఈ కార్యాక్రమంలో పార్టీ శ్రేణులు సంతోష్ కాన్షీరాం రాఘు స్వారాజ్ చింటు ఆశోక్ తదితరులు పాల్గొన్నారు

## నిర్డ్ రూరల్ టెక్నాలజీ పార్క్ ను సందర్శించిన విద్యార్థులు

హైదరాబాద్,సెప్టెంబర్12(సాక్ష్యం): చిలుకూరు - మొయిన్ఆబాద్‌లోని అరిస్టాటిల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నిర్డ్ రూరల్ టెక్నాలజీ పార్క్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో 55 మంది



ఎంబిఎ సీనియర్ విద్యార్థులు మరియు 9 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. గ్రామీణ సాంకేతిక పరిజ్ఞానం, చిన్నతరహా పరిశ్రమల పనితీరు మరియు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించడానికి ఈ పరిశీలనాత్మక పర్యటనను నిర్వహించారు. విద్యార్థులు నిపుణులతో పరస్పర చర్చలు జరిపి, గ్రామీణ ఆవిష్కరణలు మరియు చిన్న స్థాయి పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ –"మా విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకునే పాఠాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం కూడా పొందడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిశీలనాత్మక పర్యటనలు విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచన, నాయకత్వ నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన దృక్పథాన్ని పెంపొందిస్తాయి. భవిష్యత్తులో వారు పరిశ్రమలతో అనుసంధానం కావడానికి ఇవి ఎంతో తోడ్పడతాయి" అని అన్నారు. కళాశాల నిర్వహణ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థుల వృత్తి అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంది.

## ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

**మార్పులు, చేర్పులపైనా ప్రజాభిప్రాయ సేకరణ**
**ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నివేదిక సమర్పణ**

అమరావతి,సెప్టెంబర్12(సాక్ష్యం): ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు వేగవంతమైంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలోపే ప్రభుత్వానికి నివేదికని ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం భావిస్తోంది. ఆ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. అయితే పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. రెండు మూడు జిల్లాల ఏర్పాటుతో పాటు- కొన్ని చోట్ల హద్దులు మార్చే అవకాశం ఉ ఒదని సమాచారం. వైస్సార్సీపీ హాయాంలో పరిపాలన సౌలభ్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు. అయితే, ఇందులోని గందరగోళం ఉ ఒదని మార్పులు అవసరమని భావించింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు- మండలాలు గ్రామాల సరిహద్దులు పేర్ల మార్పు సర్దుబాట్లపై అధ్యయనానికి ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు- చేసింది. ఈ సబ్ కమిటీ- ఇప్పటికే ప్రజలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించింది. అంతేకాకుండా వినతలను కూడా స్వీకరించింది. వీటన్నిటిపై త్వరలో ఉపసంఘం చర్చించి అసెంబ్లీ సమావేశాలకు ముందే ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. కేంద్రం జనగణన చేయనున్నడంతో 2026 నుంచి 27 వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు పేర్లు మార్చేందుకు వీలుండదు. కాబట్టి, 2025 డిసెంబర్ 31 లోపు జిల్లాల పునర్విభజన హద్దుల్లో మార్పులు చేర్పులు పూర్తి చేసి అమల్లోకి తీసుకురావాల్సి ఉ ఒటుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు- చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగుణపాలం, దర్శి కలిపి ఐదు నియోజక వర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు- చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది.అలాగే బాపట్ల జిల్లాలోని అద్దంకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజక వర్గాలని మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలిపితే అక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక అమరావతి కేంద్రంగా కొత్తగా అర్బన్ జిల్లా ఏర్పాటు- ప్రతిపాదన కూడా ఉంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాలు గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండ నియోజక వర్గాల్లోకి వస్తాయి. వీటితో పాటు- పెదకూరుపాడు, నందిగామ, జగ్గయపేట నియోజక వర్గాలు భౌగోళికంగా అమరావతికి దగ్గరగా ఉంటాయి. వీటితో కొత్త అర్బన్ జిల్లా ఏర్పాటు చేస్తే ఐదు నియోజక వర్గాలు అయ్యే అవకాశం ఉంటుంది. ఇక గుంటూరు జిల్లాలోనూ గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పొన్నూరు, తెనాలి కలిపి ఐదు నియోజక వర్గాలు అవుతాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం పెనమలూరు నియోజక వర్గాలని ఎన్టీఆర్ జిల్లాలో కలపొచ్చు. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య, తిరువూరు, మైలవరం, గన్నవరం, పెనమలూరు సహా ఏడు నియోజక వర్గాలు అవుతాయి. కృష్ణా జిల్లాలో ఐదు నియోజక వర్గాలు ఉండే అవకాశం ఉంది.

## నేపాల్‌లో చిక్కుకున్న 44మంది నంద్యాల వాసులు

**తమవారిని రప్పించాలంటూ మంత్రి ఫరూఖ్‌కు వినతి**
**వెంటనే అధికారులతో మాట్లాడిన మంత్రి ఫరూక్**

నంద్యాల,సెప్టెంబర్12(సాక్ష్యం): నేపాల్‌లో 'జెన్‌జీ' ఉద్యమం తీవ్ర ఉద్రిక్తతలు, విధ్వంసానికి దారి తీసింది.. నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ.. అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుండగా.. ఈ సమయంలో.. ఏపీకి చెందిన మరో 44మంది టూరిస్టులు అక్కడ చిక్కుకున్న వార్తలు కలవరపెడుతున్నాయి.. నంద్యాల నుండి ముక్తినాథ్ యాత్రకు వెళ్లి , నేపాల్ లో చిక్కుకున్నారు 44 మంది యాత్రికుల బృందం.. దీంతో, మంత్రి ఫారూఖ్ ను యాత్రికుల కుటుంబ సభ్యులు ఆశ్రయించారు.. వెంటనే హోంమంత్రి అనిత , జిల్లా కలెక్టర్ రాజకుమారితో మాట్లాడిన మంత్రి ఫరూక్.. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.. ఇక, 14వ తేదీన యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు- చేశారు కలెక్టర్ రాజకుమారి.. అయితే, షోలే ట్రావెల్స్ ద్వారా 3వ తేదీన 12 రోజుల ముక్తినాథ్ యాత్రకు బయలుదేరి వెళ్లింది 44 మంది భక్తుల బృందం.. ఈ టీమ్‌లో నంద్యాల, కర్నూలు, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల, సున్నిపెంటవాసులు ఉన్నట్టుగా చెబుతున్నారు.. నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. రాజధాని ఖాట్మాండ్ లో రెండు రోజులుగా రూమ్‌లకే పరిమితమయ్యారు యాత్రకులు.. మొత్తంగా మంత్రి ఫారూఖ్ చొరవతో యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు- జరుగుతున్నాయి.. రేపు ఖాట్మాండ్ నుండి నేపాల్ - ఇండియా సరిహద్దుల్లోని భైరవ్ ప్రాంతానికి విమానంలో బయలుదేరనున్నారు యాత్రికులు.. అక్కడినుండి వోల్వా బస్సులో యూపీలోని గోరకపూర్ కు , అక్కడి నుండి విమానంలో హైదరాబాద్ కు వస్తారు.. ఈ నెల 14వ తేదీ సాయంత్రం హైదరాబాద్ చేరుకోనుంది యాత్రికుల బృందం.. యాత్రికులు క్షేమంగా ఉన్నారని , కుటుంబ సభ్యులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఫరూఖ్ అన్నారు .

## ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

న్యూఢిల్లీ,సెప్టెంబర్12(సాక్ష్యం): తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు-డు పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎస్-ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు- చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటు-పై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.

# రానున్న దశాబ్దకాలంలో మారనున్న రూపురేఖలు

**ఖఠిన చర్యలతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం**
**స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు**
**అమరావతిలో నిర్వహించినకాన్‌క్లేవ్‌లో చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్12(సాక్ష్యం): భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగు తాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. భారతీయులకు సరైన గుర్తింపు లేని



సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు.

# మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

**జగన్ హయాంలో వైద్య విద్య మరీ అధ్వానం**
**పిపిపి పద్దతిలోనే కళాశాలల నిర్వహణ**
**తేల్చి చెప్పిన సిఎం చంద్రబాబు**
**జగన్ హయాంలో నిర్లక్ష్యంపై మండిపడ్డ అనిత**
**టెండర్లను రద్దుచేసే అధికారం లేదన్న సత్యకుమార్**

అమరావతి,సెప్టెంబర్12(సాక్ష్యం): జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని .. పీపీపీ పద్దతిలోనే చేపడుతున్నామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం.. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్‌డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. వృథా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలావుంటే గతంలో జగన్ శంకుస్థాపన చేసిన వైద్య కళాశాలలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మొండి గోడల మధ్య వైద్య విద్యార్థులు చదువుకుంటారా? అని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. పునాదుల దశలోనే వైద్య కళాశాలలు ఉంటే.. అడ్మిషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో.. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చేస్తున్న విమర్శలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. నోటికొచ్చినట్లు- జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5,800 కోట్లు- అవసరం. కానీ, ఐదేళ్లలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1,450 కోట్లే. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదు. ఈ విధానంలో వైద్య కళాశాలలు నిర్మించి, మౌలికవసతులు కల్పిస్తారు. నిర్వహణ మొత్తం ప్రభుత్వమే చేపడుతుంది. కళాశాలలు తొందరగా నిర్మించాలనే ఉద్దేశంతోనే ఈ విధానం తీసుకొచ్చాం అన్నారు. జగన్ చేసిన పాపం వల్ల.. వైద్య విద్య అడ్మిషన్లు తీసుకురాలేక పోయాం. పీపీపీ విధానంలో టెండర్లు వేసేందుకు ముందుకొస్తే జగన్ బెదిరిస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మళ్లీ అధికారం లోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నారు. ఆహా అంటున్న వైద్య కళాశాలలు ఎక్కడున్నాయో చెబితే.. జగన్‌ను నేనే అక్కడికి తీసుకెళ్తా. ఆయన ఆహా అంటారో.. ఓహో అంటారో చూద్దామని అనిత అన్నారు. వైకాపా హయాంలో ఐదేళ్లలో



వైద్యకళాశాల భవన నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ నిద్రపోయారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. వైకాపా నేతలు ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైద్యకళాశాలకు భవనాలు నిర్మించక పోవడంతో వేలాది మెడికల్ సీట్లను విద్యార్థులు కోల్పోయారని చెప్పారు. లక్షలాది మందికి వైద్యం అందలేదని ఆక్షేపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వైకాపా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణ టెండర్లు రద్దు చేస్తానని జగన్ ప్రకటించడం దారుణమని.. అలా రద్దు చేయడం ఎవరి తరమూ కాదన్నారు.

## మూడు రాజధానులు కాదు.. వికేంద్రీకరణ అన్నాం

**విజయవాడ-గుంటూరు మధ్య రాజధానితో ఖర్చు తగ్గుతుంది**
**మాయాబజార్‌తో కోటరీ జేబులు నింపే పనిలో చంద్రబాబు**
**రాజధానిపై మాట మార్చిన వైకాపా నేత సజ్జల**

అమరావాతి,సెప్టెంబర్12(సాక్ష్యం): రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. మూడు రాజధానులని అనలేదని, వికేంద్రీకరణ గురించే మాట్లాడామని మాట మార్చారు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే ఖర్చు తక్కువ అవుతుందన్నారు.. అయితే, ఇంతకు ముందు అమరావతిని రాజధానిగా తీసేస్తామని మేం అనలేదన్నారు.. అమరావతిని కలుపుకొని డీసెంట్రలైజ్ అన్నాం.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నాం.. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారన్నారు.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే శాశ్వత పరిష్కారం అవుతుందున్నారు.. చంద్రబాబు తాను, తన కోటరీ జేబులు నింపుకునే ఆలోచన చేస్తున్నారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.. అమరావతిని మాయా బజారులాగా కట్టాలని అంటే లక్షల కోట్లు ఖర్చు అవుతుంది.. రాష్ట్రం భరించలేనంత ఖర్చు రాజధానికి అవుతుంది.. చంద్రబాబు రాజధానిని అప్పులు పాలు కాకుండా



చూడాలని సలహా ఇచ్చారు. కేంద్రం రాజధానికి డబ్బు ఇస్తే ఎవరికి అభ్యంతరం లేదు.. కానీ, చంద్రబాబు లోను తీసుకొని రాజధాని కడుతున్నారని విమర్శించారు సజ్జల.. అమరావతిని జగన్ అభివృద్ధి చేశారన్న ఆయన... మేం పరిపాలన రాజధాని విశాఖ, న్యాయ రాజధాని కర్నూల్ అనుకున్నాం.. కానీ, మేం అనుకున్నది జరగలేదు.. అమరావతి ప్రాంతంలో రాజధాని కంటిన్యూ అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు.. అయితే, రాజధాని నిర్మాణం చంద్రబాబు చేతిలో ఉంది.. రాజధాని పూర్తి కాకపోతే వేరే ఆలోచన వచ్చే అవకాశం ఉందన్నారు.. మరోవైపు, రాజధాని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు సజ్జల.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే మహా నగరం తయారు అవుతుంది.. 500 ఎకరాల్లో రాజధాని సరిపోతుందని వైఎస్ జగన్ గతంలోనే చెప్పారు.. ఈ ప్రాంతంలో ఇప్పటికే పశ్చిమ బైపాస్ అందుబాటులో ఉంది.. తూర్పు బైపాస్ కూడా అందుబాటు-లోకి వస్తుంది.. దగ్గరలోనే బందరు పోర్టు కూడా ఉంది.. ఇటువైపు అయితే త్వరగా ఒక మహానగరం రెడీ అవుతుందన్నారు సజ్జల.. చంద్రబాబు ఇప్పుడు మళ్లీ ల్యాండ్ పూలింగ్ అంటున్నారు.. చంద్రబాబు లాండ్ పూలింగ్ అంటే అనుమానాలు వస్తున్నాయన్నారు సజ్జల.. లక్షల ఎకరాలు తీసుకుని ఏం చేస్తారు..? అని ప్రశ్నించారు.. రాజధాని కంటిన్యూ చేయడం చంద్రబాబు చేతిలోనే ఉందన్నారు.. రాజధాని పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఆలోచనలు రావు.. రాజధాని కాకపోయినా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం అన్నారు వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి..

# తురకపాలెం సమస్యలపై ప్రత్యేక దృష్టి

**పరీక్షల నివేదికలు రాగానే చర్యలు**
**న్యూ రాజరాజేశ్వరి పేటలో అదుపులోడయేరియా**
**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్**

విజయవాడ,సెప్టెంబర్12(సాక్ష్యం): తురకపాలెంలో అనారోగ్య సమస్యలు, పలువురి పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో ప్రస్తుతం డయేరియా పరిస్థితి అదుపులో ఉందని చెప్పుకొచ్చారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పర్యటించారు. మెడికల్ క్యాంపులో రోగులతో మంత్రులు సత్యకుమార్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడారు. అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ వాటర్‌ను పరీక్షలకు పంపామని వెల్లడించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా తాగునీటి సత్యకుమార్ యాదవ్. డయేరియా వల్ల ఎవరూ చనిపోలేదని.. వదంతులు నమ్మొద్దని పేర్కొన్నారు. డయేరియా వచ్చిన వారు పలు రకాల కారణాలు చెబుతున్నారని తెలిపారు. పానీపూరీ తిన్నారని, నీళ్లు అని, వంకాయ, ఎండుచేప కూర తినడం వల్ల డయేరియా వచ్చిందని వారు అంటు-న్నారని చెప్పుకొచ్చారు. ఈ రిపోర్టులో కూడా నెగిటివ్ వచ్చిందని.. రెండో విడుత కూడా ల్యాబ్‌కు పంపామని వెల్లడించారు. బుడమేరు ప్రాంతం కాబట్టి.. భూగర్భ జలాలు కలుషితం అయ్యాయనే కోణంలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని



మృతికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామని.. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వంద పడకల ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డయేరియాపై ఏపీ ప్రభుత్వ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ సరఫరా నిలిపి వేశామని చెప్పుకొచ్చారు. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలతో కూడా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు ఇచ్చామని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో 141 మంది డయేరియా (ఉశససర।శ ఈశ।) బారిన పడ్డారని చెప్పుకొచ్చారు. డయేరియా బారిన పడ్డా అందరికీ చికిత్స చేశామని.. ఇప్పుడు 68 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.డయేరియా ప్రబలిన వెంటనే అధికారులు వేగంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. మంత్రులు నారాయణ, సత్యకుమార్‌లు ఇక్కడకు వచ్చి ప్రజలతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఇక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, తాను ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తిరుపతి

**టూరిజం పాలసీపై ఇన్వెస్టర్ మీట్‌లో మంత్రి దుర్గేశ్**

తిరుపతి,సెప్టెంబర్12(సాక్ష్యం): తిరుపతిని యాంకర్ హబ్‌గా చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా శుక్రవారం తిరుపతిలోని తాజ్ హోటల్‌లో మంత్రి దుర్గేష్ అధ్యక్షతన రీజనల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న పర్యాటక రంగ అభివృద్ధి, పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక భూ కేటాయింపుల విధానం, పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు- పర్యాటకంగా తిరుపతిలో ఉన్న అవకాశాలను తెలియజేశారు. ఇన్వెస్టర్స్, హోమ్ స్టే ఆపరేటర్స్‌తో మంత్రి ప్రత్యేకంగా చర్చలు జరిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే దాదాపు రూ.12,000 కోట్లు- పర్యాటక పెట్టుబడులు సాధించామంటే ఇన్వెస్టర్లలో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక




మోర్తాడ్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) మోర్తాడ్ లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపిక అయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జరిగిన పోటీలో మంచి ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థినీలు నందిని నవీన స్వప్న లు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసారని తెలిపారు. ఈనెల 13 నుండి రెండు రోజుల పాటు జనగాం జిల్లా జాఫర్గడ్ లో జరిగే 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలలో నిజామాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొంటారని వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థినీలను ఉపాధ్యాయులు అభినందించారు.

## బేస్మెంట్ దగ్గరే ఆగిన అదనపు గదులు

– మేస్త్రి కోసం ఎదురు చూపు



కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) కమ్మర్ పల్లి మండలం కొనసాంద్రం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్మాణం లో వున్న అదనపు గదులు బేసుమేట్ వరకు వచ్చి ఆగి పోయినట్లు తెలుస్తోంది.పిఎం శ్రీ క్రింద మంజూరు ఐన అదనపు గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం 32 లక్షలు మంజూరు చేయగా, అందులో 10 లక్షలు డ్రా చేసి నట్లు తెలుస్తోంది.గదుల నిర్మాణం కు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కాంట్రాక్టర్ గా బేస్మెంట్ పూర్తి చేశారు. నిర్మాణం లో నాణ్యత లోపించి నట్లు తెలుస్తోంది. బేస్మెంట్ వరకు కొలతలు చేసి ఐదు లక్షలు వరకు మేస్త్రి కి ఇచ్చి నట్లు వినికిడి. కాగా బేస్మెంట్ వద్ద ఆగి నిర్మాణం జరగడం లేదు. సంబంధిత ఏఈ కొలతలు చేసి మేస్త్రి కి ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయని అడుగగా నిర్మాణం చేసే మేస్త్రి ఊరిలో లేకపోవడం తో పనులు జరగడం లేదని, ఏఇ చేపినట్లే కొలతల ప్రకారం ఖర్చు చేశామని . మేస్త్రి రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆగి పోయిన పనులను తొందరగా చేస్తామని ఏ ఇ అన్నారు. ఎలాంటి అక్రమలు జరగలేవన్నారు.

## కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు కమ్మర్ పల్లి మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం నిర్వహించారు.గ్రామంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి నేరాలను అరికట్టడంలో, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో సీసీటీవీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి వీధి, ప్రధాన చౌరస్తాలు, పబ్లిక్ ప్రదేశాల్లో సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటు చేస్తే గ్రామంలో భద్రతా వాతావరణం నెలకొంటుందని అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలు,వ్యాపార వర్గాలు, పోలీస్ సూచనలను శ్రద్ధగా విన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ అధికారులు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజల సహకారంతోనే నేర నియంత్రణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ భద్రతా చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది బద్రి,గణపతి, వెంకటేశ్వర్లు,సంతోష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



మోర్తాడ్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) నిజామాబాదు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన గాండ్ల రాజశేఖర్ ను మోర్తాడ్ బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఉన్నత పాఠశాల లో ఫిజిక్స్ గణితంకు సంబందించిన మూడు మండలాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. భోజన విరామ సమయంలో జిల్లా స్థాయిలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయునిగ సన్మానం పొందిన ఎర్గట్ల ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సైన్స్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ ను ఉపాధ్యాయులు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ కాంప్లెక్స్ కార్యదర్శి రవీందర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## హసకొత్తూర్ గ్రామంలో తాగునీటి కొరత



కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) కమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు గ్రామంలో ఎస్ సి కాలనీలో కరెంటు లేక చాలా రోజుల నుండి బోర్ నడవక కాలనీ వాసులు నీళ్ల కోసం ఇబ్బంది లు ఎదురుకొన్నారు. రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డికి ఈ విషయం చెప్పగానే తక్షణమే చర్యలు తీసుకొని త్రీ ఫేస్ కరెంటు ఇప్పించి 12 గంటల లోపే పని చేయించి నందుకు కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కలనివాసులు రుణపడి ఉంటాము అని తెలిపారు. ఎస్ఈ, రవీందర్, సబ్ ఇంజనీర్ హమీద్, లైన్మెన్ అశోక్, విజయ విద్యుత్ అధికారులకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

## ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన వైద్యులు



ఇందల్వాయి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) ఇందల్వాయి మండలపరిధిలో గౌరారం ఉపకేంద్రం లోని డోంకల్ గ్రామంలో సూ%స్త్రజ బఎ%ర్య ఆరోగ్య సంస్థ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఇందలవాయి వైద్యాధికారిని డాక్టర్ షారోన్ షైనీ క్రిస్టినా రోగులందరిని పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో జ్వరము దగ్గు జలుబు కీళ్ల నొప్పులు తో బాధపడుతున్న రోగులందరికీ చికిత్స అందించడం జరిగింది. 15 మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది. పదిమందికి డెంగ్యూ పరీక్ష నిర్వహించడం జరిగింది. అందరికీ నెగిటివ్ రావడం జరిగింది. ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని గ్రామ కార్యదర్శి రాములకు ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయాలని దోమలు లార్వా వృద్ధి చెందకుండా టెమో ఫాస్ స్ప్రే చేయాలని తెలిపారు. దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ ఆలీ సూర్య ఆరోగ్య సంస్థ కోఆర్డినేటర్ వినోద్, ఎంఎల్ హెచ్పి లు కీర్తన,మలేహ, సుచరిత, గ్రామ కార్యదర్శి రాములు, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి ఆశా కార్యకర్తలు రజిత,డొంకల్ లక్ష్మి గౌరారం లక్ష్మీలు పాల్గొన్నారు.

## వార్తలు రాయడమే నేరమా వార్తలు పెడితే పార్సనల్ టార్గెట్ చేస్తున్న మట్కా, బెల్టు షాప్ ఏజెంట్లు



బాల్కొండ ఆర్.సి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం, భీమ్ గల్ మండలం బాబాపూర్ గ్రమంలో నాయొక్క షాప్ లో మంట పెట్టిన వారిని శిక్షించాలని ఈ రోజు భీమ్ గల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. నేను సదాశివ్, భారతి ఛానల్లో రిపోర్టర్గా పని చేస్తున్నాను. నాది బాబాపూర్ గ్రామంలో ఉన్న ఒల్ సెల్ షాప్ డీలర్ షాప్. నా షాప్ గ్రామ ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉంది. తేదీ 11/09/2025 న రాత్రి సుమారు 2 గంటల సమయంలో, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నా షాప్‌కు నిప్పంటించి పారిపోయారు. దీని వల్ల నాకు ఆర్థికంగా మరియు మానసికంగా తీవ్రమైన నష్టం కలిగింది. అలాగే, , నేను భీమ్ గల్ మట్కా పై న్యూస్ కవర్ చేయడం వల్ల వార్త ను చుసిన అధికారులు మట్కా ఏజెంట్ల పై చర్యలు తీసుకోని పలువురి పై కేసులు నమోదు చేశారు.కేసుల అయినందున వార్త పెట్టినందుకు బాబాపూర్ గ్రామానికి చెందిన నరేష్ %ం%/0పోషన్న నన్ను గత కొన్ని నెలల నుండి కక్షతో వేధిస్తూ, హాని చేయాలని ప్రయత్నిస్తున్నాడు. 10/9/2025 నాడు అక్రమంగ మద్యం అమ్ముతున్న కేసులో అరెస్ట్ చేశారు, అదికూడా నేనే చేశానని నేను కవర్ చేసినందుకు, నాపై కక్ష గట్టి జంగిటి నరేష్ అనేవ్యక్తి ఈ దాడికి కారణంగా ఉండొచ్చని నేను అనుమానిస్తున్నాను. అందువల్ల, నాపై జరిగిన ఈ ఘటనపై తగిన విచారణ చేసి, నిప్పు పెట్టిన వారిని గుర్తించి, సరైన చట్టపరమైన చర్యలు తీసుకునేలాఉన్నతధికారులు లను, జిల్లా సీపీ ని కోరుకుంటున్నాను.

### గాంధీ భవన్ ముట్టడి మున్నూరు కాపు

## రాష్ట్ర యువత కార్యదర్శి: దోంగ్లి శ్రీనివాస్



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) మున్నూరు కాపులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ చలో గాంధీభవన్ అనే నినాదంతో గాంధీభవన్ ముట్టడి చేయడం జరిగింది . రాష్ట్రంలో మున్నూరు కాపులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ..మునురుకాపు కార్పొరేషన్కు 2000 కోట్లు నిధులు ప్రకటించాలని అలాగే కార్పొరేషన్ యొక్క విధి విధానాలను తెలపాలని మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలని గాంధీభవన్ ముట్టడించామని మా డిమాండ్లను తెలియచెప్తామని వెళితే అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పోలీస్ సర్కారు అక్రమంగా అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందన్నారు, ఈ అరెస్టులకు భయపడేది లేదని న్యాయం జరగకపోతే ఎక్కడ వరకు అయినా వెళ్తామని హెచ్చరించారు.

### పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి

## రోడ్డును పరిశీలించిన మంత్రి సీతక్క

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) కామారెడ్డి జిల్లాలో క్రిందటి నెలలో కురిసినటువంటి భారీ వర్షాలకు గాను రోడ్లకు భారీ నష్టం జరిగినందున రోడ్ల పునరుద్ధరణ లో భాగంగా శుక్రవారం జరిగినటువంటి తనిఖీ లో పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డును పరిశీలించిన పిఆర్ మంత్రి సీతక్క గవర్నమెంట్ అడ్వైజర్ షబ్బీర్ అలీ మరియు సి ఈ పి ఆర్ సమత.ఇందులో భాగంగా పి ఆర్ ఈ ఈ దుర్గాప్రసాద్ డిప్యూటీ ఈ ఈ స్వామి దాసు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) ఓవైపు వరి పంటకు వేయాల్సిన యూరియా సమయం దాటి పోతుంటే మరోవైపు యూరియా దొరకకపోవడంతో ఆగ్రహించిన రైతన్నలు కామారెడ్డి-గుందారం రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి లో యూరియా కోసం రెండు రోజులుగా ఎరువుల విక్రయ కేంద్రం చుట్టూ తిరుగుతున్నా యూరియా రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం యూరియా కోసం వెళ్లిన రైతులకు అధికారులు టోకెన్లు ఇచ్చి శుక్రవారం యూరియా వస్తుందని తిప్పి పంపించి వేశారు. తీరా శుక్రవారం ఉదయమే యూరియా కోసం వెళ్లగా చావు కబురు చల్లగా చెప్పినట్లుగా ఈరోజు యూరియా రాలేదని రేపు రావాలంటూ అధికారులు సూచించడంతో మరింత ఆగ్రహానికి గురయ్యారు. ఒకటి రెండు బస్తాల యూరియా కోసం రోజుల తరబడి తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా తెప్పించి అందజేయాలని కోరారు.

## ఇళ్లను త్వరగా నిర్మించుకునేలా ప్రోత్సహించాలి




కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి మండలం లోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో వివిధ నిర్మాణ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పూర్తి అవగాహన కల్పించారు. లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరాలతో పాటు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించారు. ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా ఇసుకను లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి, లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా తెచ్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్) సుభాష్, ఏ ఈ రాము తో పాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్పత్తి వృద్ధిలో యువత పాత్ర కీలకం



మోర్తాడ్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) భారతస్తుల జాతీయ ఉత్పత్తిల వృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి పెద్దన్న అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్ ముగింపు సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు ఆర్థిక విద్య మార్కెట్ పెట్టుబడులు వృద్ధిపట్ల అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను మెయిల్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భూపతి సెక్యూరిటీ ట్రైనర్ డాక్టర్ ఎ బాలచంద్రం వి దశరథ్ అవంతి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

### సొంతింటి కెళ్లి మృత్యు ఒడిలోకి

## గుండె పోటుతో సీనియర్ జర్నలిస్ట్ మృతి

– అంతక్రియల్లో పలువురు నేతలు



ఇందల్వాయి మండల సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) ఇందల్వాయి. డిచ్పల్లి కేంద్రంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన. సీనియర్ జర్నలిస్ట్. లక్క పత్రి నారాయణ గత 30 ఏళ్లుగా పాత్రికేయ రంగం లో వివిధ పత్రికల్లో పని చేసి గురువారం తన స్వగ్రామమైన డిచ్ పల్లి మండలం లోని మిట్ట పల్లి గ్రామం లో పెద్దల అమావాస్య పండగ చేద్దామని సీనియర్ జర్నలిస్ట్ లక్కపత్రి నారాయణ (55) గురువారం ఉదయం కాల కృత్యాల కోసం బాత్ రూమ్ వెళ్తున్న క్రమం లో గుండె పోటు తో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. శుక్రవారం మిట్ట పల్లి గ్రామం లో అంతక్రియలు నిర్వహించగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మండవ, మాజీ ఎమ్మెల్యే ఎండల, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, నాగేష్ రెడ్డి, అంత క్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దని కుటుంబానికి బరోసా కల్పించారు. ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ మృతి పత్రిక రంగానికి తీరని లోటని పలువురు నేతలు పేర్కొన్నారు. బారీ జన సంద్రం లో అంత క్రియలు ముగిశాయి. కుటుంబ పెద్ద దిక్కు మృతి చెందడం తో కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఇన్వెస్టిగేషన్ శిక్షణ ప్రారంభించిన సిపి

– రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవలసిన తక్షణ చర్యలు

– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య






నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) ప్రజల రక్షణ రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విచారణ కోసం, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో శుక్రవారం హోక్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. "రోడ్డు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు చాలా కీలకం. ప్రతి ప్రమాదం వెనుక ఉన్న అసలైన కారణాలను వెలికితీసి, భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు ఇది ఎంతో సహాయపడుతుంది" అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ సిబ్బంది గౌరవంగా తీసుకొని, సమర్ధంగా ఉపయోగించుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించి. రోడ్డు ప్రమాదాల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించనున్నారు. ఈ శిక్షణతో రోడ్డు భద్రత మెరుగవడం, బాధితులకు న్యాయం కలగడం మరియు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు ఉపయోగపడే సమాచారం సేకరణ సాధ్యమవుతుంది అని అన్నారు.కావున ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతీ విషయాలను పోలీస్ స్టేషన్ లోని ప్రతీ సిబ్బంది కి తెలియజేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) శ్రీ బస్వరెడ్డి, ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ మస్తాన్ అలీ, ఈథర్ మేనేజర్ శ్రీ వర్షా నిహాంత్, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ సాహెల్ మోటో, నూర్ ఖాట్టర్ పాల్, చిరాగ్ కాటేగర్, సి.టి.సి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివరాం, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు, ఐ.టి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి

## కామారెడ్డి ఇండియ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వారి చెక్కు అందజేత

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్) కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలోని ఈరోజు గ్రామ పంచాయతీ సిబ్బందికి గత సంవత్సరం గ్రామ పోస్ట్ ఆఫీస్ లో గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వారి పాలసీ తీసుకోవడం జరిగింది గ్రామపంచాయతీ సిబ్బంది గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు గ్రామ పంచాయతీ సిబ్బంది వాటర్ మెన్ భూమయ్య పోస్ట్ ఆఫీస్ లో పాలసీ తీసుకున్నారు అతను ఐదు నెలల కిందట వాటర్ ట్యాంక్ నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో కాలు విరిగింది వారికి పోస్ట్ ఆఫీస్ లో పాలసీ క్లెయిమ్ చేసుకోవడం జరిగింది ఈ రోజు 106000 ఒక్క లక్ష ఆరువేల చెక్కు రూపాయలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలోకామారెడ్డి ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎంపీడీవో ఈరోజు అతనికి చెప్పు అందజేయడం జరిగింది మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోస్ట్ ఆఫీస్ పాలసీ తీసుకోవాలని అన్నారు ఆరోగ్య సమస్యలు ఎలాంటి అపాయం జరిగిన పాలసీ బాగుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో ఎంసీబా రాణి కామారెడ్డి ఇండియన్ పోస్ట్ బ్యాంక్ కామారెడ్డి మేనేజర్ అభిమన్యు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు గ్రామ కార్యదర్శి దుబ్బాక కల్పన గ్రామ పెంటయ్య అశోక్ సంతోష్ దోకోటి సుదర్శన్ రావు గైని శోభ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ 50వేలు చెల్లించాలి

## – మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి







**ఖానాపురం సెప్టెంబర్ 12 ( సాక్ష్యం న్యూస్ ) :** యూరియా అందక పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ 50వేలు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఖానాపురం మండలం మంగళవారిపేట ,గొల్లగూడెం తండా గ్రామాలలో యూరియా దొరకక నష్టపోయిన పంటలను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ధి మాట్లాడుతూ యూరియా పంపిణీలో స్థానిక ఎమ్మెల్యేకు మంత్రులకు, అవగాహన లేదని విమర్శించారు. ఖానాపురం మండల వ్యవసాయ అధికారి రైతుల పట్ల వివక్షత చూపుతున్నాడని తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడుతున్న వ్యవసాయ అధికారుల పైన కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. గొల్లగూడెం తండాకు చెందిన రైతుకుటుంబం తేజవత్ శ్రీను స్రవంతిల ఆరెకరాల మొక్కజొన్న పంటకు యూరియా అందక పంట నష్టపోయారన్నారు. దెబ్బ తిన్న పంటలో పశువులను మేపడం ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమన్నారు. లావుడియా రాము లలిత కుటుంబాన్ని వారి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి వారికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధైర్యాన్ని చెప్పాడు. యూరియా కొరత వలన గిరిజనులతోపాటు సన్న చిన్న కారి రైతుల యొక్క పత్తి, వరి, మొక్క జొన్న, పంటలు పూర్తిగా ఎర్రబడి పోతున్నాయి పశువులను మేపే దుస్థితి వచ్చిందన్నారు. దీనికి ముమ్మాటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, నైతిక బాధ్యత వహించాలన్నారు. పెట్టుబడి మొత్తం పూర్తయినది ,కోత దశ ఏరుకునే దశకు వచ్చింది, ఒక యూరియా బస్తా దొరికితే ప్రతి ఎకరానికి లక్ష రూపాయల విలువచేసే వివిధ పంటల దిగుబడి రైతుల చేతికి వచ్చేటువంటి పరిస్థితి ఈ చివరిసమయంలో యూరియా బస్తా కోసం పది రోజుల నుండి పదిసార్లు లైన్ లో నిలబడ్డ అస్వస్థకు గురైన భార్య ,పిల్లలతో, చిన్నపిల్లలతో, భుజాన ఎత్తుకొని లైను నిలబడ్డప్పటికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కరువైందన్నారు. ఇది ముమ్మాటికి విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమైనటువంటి ప్రభుత్వం అనాచిత నిర్ణయాల వల్ల ఈ నష్టం జరిగిందన్నారు. ప్రతి ఎకరాకు 3 పంటల సంబంధించి ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలు కూడా ఎర్రబడి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. దిగుబడి 30 నుండి 40 శాతం దిగుబడి తగ్గిపోయేటువంటి ప్రమాదం ఉంది పత్తి, వరి, మొక్క జొన్న దిగుబడి , ఈ పంటల మీద ప్రభావం చాలా తీవ్రంగా ఉందన్నారు. ఒక్క బస్తా యూరియ ఇస్తే లక్ష రూపాయలు రైతు చేతికొచ్చినటువంటి పంట నాశమవుతుందన్నారు. ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని చెప్పి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా నర్సంపేట నియోజకవర్గం లో తీవ్రమైన నిరసనలు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఏ ముఖం పెట్టుకొని మీరు స్థానిక సంస్థల ఎన్నికలకు వస్తారు, ఎన్నికలకు వచ్చేటువంటి ధైర్యం కూడా కూడా లేదు మీకు తప్పించుకొని తిరుగుతున్నారు. దొంగల పారిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆలోచనలన్నీ రైతులకు అర్ధమవుతున్నాయి.కెసిఆర్ గారు ఉన్నప్పుడు ఆర్ ఎఫ్ ఓ ఆర్ పట్టాలు ఇచ్చారు. సకాలంలో రైతుబంధు ఇచ్చారు.మంచిగా దిగుబడి వచ్చింది , మద్దతు ధరకు కొనుగోలు చేసి డబ్బులు వేసిండు, అన్ని కోల్పోయి రైతులు బజార్ న పడే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ రైతాంగానికి కూడా మేము పిలుపునిస్తున్నాం , భరోసా ఇస్తున్నాం, మీకు కెసిఆర్ ఉన్నారు మీకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది, తీవ్రమైన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంది, మీరు మనోధైర్యం కోల్పోకుండా పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రతి పంటకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇచ్చేంతవరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను నిలదీయాలని, తీవ్రమైన నిరసనలకు సిద్ధంగా ఉండాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య , మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , బాలు నాయక్ , ఉపెందర్ రెడ్డి, మక్కా వెంకన్న ,గొంది నాగేశ్వర్ రావు ,అబోతు అశోక్ ,రాధరపు శ్రీను , వెంకన్న,బాలకిషన్ ,రమేష్ , పూలునాయక్ ,మురళి , మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు క్లస్టర్ బాధ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల మండలంలో సిపిఎం

# జాతీయ నేత సీతారాం ఏచూరి వర్ధంతి సభ





**చేర్యాల, సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్)** సీపీఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సభ శుక్రవారం చేర్యాల మండలం నాగపురి, శబాష్‌గూడెం గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అలుపెరుగని పోరాట యోధుడిగా ఐదు దశాబ్దాల పాటు విద్యార్థిదశ నుంచి భారత రాజకీయాల్లో విశిష్ట సేవలు అందించిన మహానేత ఏచూరి అని అన్నారు. మూడుసార్లు జాతీయ కార్యదర్శిగా, రాజ్యసభలో ప్రజాహితం కోసం గళమెత్తిన నాయకుడు. ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి, దేశ ప్రజలకు తీరని నష్టం" అని అన్నారు. అలాగే దేశంలో ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై, ఎన్నికల్లో అవినీతి, అక్రమ పద్దతులు, నిరుద్యోగం, పేదరికం, అసమానతలకు వ్యతిరేకంగా ఏచూరి పోరాటం కొనసాగిందని పేర్కొన్నారు. ప్రజలు ఐక్యంగా ఉద్యమించిన్నప్పుడే ఏచూరికి నిజమైన నివాళి అవుతుంది" అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనకయ్య, మోకు ఇంద్రం, ఎస్‌డీ ఇస్మాయిల్, ఆవుల చంద్రయ్య, జిడాల చంద్రయ్య, దండ్ల రమేష్, గందాల బాలు, దాసరి కనకయ్య, దండ్ల కొమురయ్య, ఎస్‌డీ మునీర్, రాజపేట జాన్, ముత్తగారి లక్ష్మయ్య, భూ లక్ష్మి నర్సింగరావు, ముత్తగారి శ్రీనివాస్, దేవులపల్లి కృష్ణమూర్తి, ఉల్లంపల్లి రవి, ఎలుగు రవి, బండకింది యాదగిరి, నాగపురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్









**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని గార్ల , డోర్నకల్ మండలాలో కొనసాగుతున్న యూరియా సరఫరా ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లను అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న యూరియా పంపిణీ సరఫరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక ప్రకారం యూరియా సరఫరా చేస్తూ వచ్చే యూరియా కు సంబంధించి ముందస్తు సమాచారం ఇస్తూ పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నారని, ఈ రోజు గార్ల ప్రాథమిక సహకార సొసైటీ (222), ములకనూరు, (222), డోర్నకల్ మండలం గొల్లచర్ల ప్రాథమిక సహకార సొసైటీ లో (333) బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద రైతులకు త్రాగునీరు, టెంట్లు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. గార్ల కేజీబీవీనీ సందర్శించి తరగతి గదులను, పరిసరాలను, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, లను పరిశీలించారు, పిల్లలకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనను అందించి ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.గార్ల, డోర్నకల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో సబ్ సెంటర్ పరిధిలో సిద్ధంగా ఉండాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. పాఠశాలలు, హాస్పిటల్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రైతులకు యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే యూరియాను పోలీస్, వ్యవసాయ సహకార అన్ని విభాగాల సిబ్బందితో కలిసి పారదర్శకంగా వేగంగా సరఫరా చేయడం జరుగుతుందని రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఆయన సూచించారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారులు డిపిఓ హరిప్రసాద్, నరసింహ మూర్తి, స్థానిక తహసీల్దారులు శారద, ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు రామారావు, మురళీ మోహన్, తదితరులు ఉన్నారు.

# సాంప్రదాయాలకు చిన్నంగా బొడ్డెమ్మ పండుగ





**సెప్టెంబర్ 12 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక దంతాలపల్లి మండల కేంద్రంలో సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నవరాత్రి ఉత్సవాలలో భాగమైన బొడ్డెమ్మ పండగను నిర్వహించుకున్నారు. ఆధునిక ప్రపంచంలో సెల్ ఫోన్లకే పరిమితమైన యువతకు బొడ్డెమ్మ అనే పండగ పై ఆదరణ తగ్గకుండా కొన్ని కొన్ని గ్రామాలలో ఇప్పటికీ బొడ్డెమ్మ పండగను నిర్వహించుకోవడం జరుగుతుంది అందులో భాగంగానే శుక్రవారము దంతాలపల్లి మండల కేంద్ర సెంటర్ లో ఏర్పాటు చేసిన బొడ్డెమ్మ వేడుకలో మహిళలు ముందుగా పుట్ట దగ్గరికి వెళ్లి పసుపు,కుంకుమ,పూలువేసి పాలు,పెరుగు పోసి చక్కెర లేదా బెల్లం నైవేద్యంగా పెట్టి కొబ్బరికాయ కొట్టి పుట్టకు దండం పెట్టుకొని హారతి వెలిగించి పుట్టను త్రవి పుట్టమన్ను తీసుకువచ్చి అమ్మాయిలతో చక్కపీటపై ఐదు దొంతురులుగా తయారు చేపించి ఐదో దొంతురుపై పసుపు కుంకుమ తీరొక్కపూలతో అలంకరణ చేపించారు. చెక్కపీటపై నాలుగు వైపులా మట్టి ముద్దలు పెట్టించిన తరువాత పసుపుతో చేసిన పసుపుగౌరమ్మ ను పెట్టి పసుపు కుంకుమ వేసి దీపం వెలిగించి పూజలు చేశారు. అమ్మవారి అలంకరణ అనంతరం మహిళలు,అమ్మాయిలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పసుపు,కుంకుమ,పూలుపండ్లు సమర్పించి పూజలు చేసి తమ మనసులో అమ్మవారిని స్మరించుకున్నారు. అనంతరం ఆనందంతో చిన్నా పెద్దా అనే భావనలేకుండా నృత్యాకోలాటాలతో భజనలు చేసుకున్నారు. ఈ విధంగా బొడ్డెమ్మకు తొమ్మిది రోజులపాటు పూజలు జరిపి తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేస్తారు. అనంతరం మహిళలు బతుకమ్మ వేడుకలను కోలాహలంగా జరుపుకుంటారు.

# దేశ సమైక్యత సమాజం కోసం రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

## – రాజ్యాంగ విలువల కోసం పోరాడిన యోధుడు సీతారాం ఏచూరి






**జహీరాబాద్, సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్)** కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆచార్య డిగ్రీ కాలేజ్ లో నిర్వహించడం జరిగింది. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ (%వాఖీ×%) జహీరాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య డిగ్రీ కళాశాలలో సీతారాం ఏచూరి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్య అతిథిగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాణిక్యం మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఎస్ఎఫ్ ఐ మాత్రమే కాకుండా, భారతీయ విద్యార్థి – యువజన ఉద్యమానికి, మార్క్సిస్టు ఉద్యమానికి, దేశీయ రాజకీయాలకు అపార మైన సేవలందించారు. 1974లో జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జె ఎన్ యూ)లో చదువుతూ ఎస్ఎఫ్ ఐ చేరిన ఆయన,1978 లో అఖిల భారత జాయింట్ సెక్రటరీగా, తర్వాత అఖిల భారత అధ్యక్షుడిగా (1978–1986 ) ఎన్నికయ్యారు. కేరళ లేదా బెంగాల్ నుంచి కాకుండా మొదటి అధ్యక్షుడిగా ఎస్ ఎఫ్ ఐ చరిత్రలో ఆయన పేరు ముందుంది. ఎస్ ఎఫ్ ఐ మొట్టో "స్టడీ అండ్ స్ట్రగుల్" (చదువు–పోరాటం) ని జీవితమంతా అనుసరించి, విద్యార్థుల హక్కుల కోసం, విద్యా విధానాల పోరాటంలో ముందుండే వారు. ఆయన ఎస్ ఎఫ్ ఐ జర్నల్ "స్టూడెంట్స్ స్ట్రగుల్" ఎడిటర్‌గా కూడా పనిచేసి, విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్, విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్,ఏరియా కమిటీ నాయకులు, కోటిరెడ్డి, సాయి గౌడ్,సందీప్,రిషి, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే రక్ష జాగ్రత్తే జీవన భద్రత

– సీజనల్ వ్యాధులపై గౌరయపల్లి గ్రామములో కళాప్రదర్శన



**కొమురవెల్లి, సెప్టెంబర్ 12 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గౌరాయిపల్లి గ్రామములో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించే కళాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీమ్ లీడర్ పిల్లిట్ల శ్యాంసుందర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కోసం నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈగలు%–%దోమలు పెరగకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పిలుపునిచ్చారు. సారధి కళాకారులు పిన్నింటి రత్నం, సనువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్, పన్నీరు శ్రీనివాస్, తండా బిక్షపతి, ఎల్లా సిద్ధులు, రాచపల్లి శైలజ తదితరులు పాటలతో, మాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు.



## హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ నుంచి వాషింగ్టన్ సుందర్‌కు ఆఫర్

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో టీమిండియా తమ తొలి మ్యాచ్‌లోనే యూఏఈపై 9 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించి టోర్నమెంట్‌లో అడుగుపెట్టింది. రాబోయే రోజుల్లో పాకిస్థాన్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తీసుకున్న ఓ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. జట్టులో రిజర్వ్ ఆటగాడిగా ఉన్న ఆయన.. టోర్నమెంట్ మధ్యలోనే టీమిండియాను వీడి ఇంగ్లాండ్‌కు బయలుదేరారు.వాషింగ్టన్ సుందర్‌ను ఆసియా కప్ 2025 కోసం ప్రధాన జట్టులో కాకుండా రిజర్వ్ స్క్వాడ్‌లో చేర్చారు. దీంతో వాషింగ్టన్ సుందర్ కు ఈ టోర్నమెంట్లో ఆడే అవకాశం దాదాపు లేదనే చెప్పాలి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడేందుకు హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ నుంచి ఆయనకు ఓ కీలక ఆఫర్ వచ్చింది. తన ఆటను కొనసాగించాలనే ఉద్దేశంతో వాషింగ్టన్ సుందర్ ఈ ఆఫర్‌ను అంగీకరించారు. ఇప్పుడు వాషింగ్టన్ సుందర్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హ్యాంప్‌షైర్ తరఫున మిగిలిన రెండు మ్యాచ్‌లలో బరిలోకి దిగనున్నారు.వాషింగ్టన్ సుందర్‌ను తమ జట్టులోకి స్వాగతిస్తూ హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "సుందర్‌ను మా జట్టులోకి చేర్చుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది. స్వాగతం వాషి! భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, రోజ్ అండ్ క్రౌన్‌పై మా చివరి రెండు మ్యాచ్‌లకు హ్యాంప్‌షైర్ తరఫున ఆడతారు" అని పేర్కొంది.క్లబ్ క్రికెట్ డైరెక్టర్ గైల్స్ వైట్ కూడా సుందర్ రాకపై తన ఆనందాన్ని పంచుకున్నారు. "వాషింగ్టన్‌ను మా జట్టులోకి చేర్చుకోవడం మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇంగ్లాండ్‌పై అతని గత సిరీస్ అద్భుతంగా ఉంది. సోమర్‌సెట్, సర్రే జట్లపై రాబోయే రెండు కీలక మ్యాచ్‌లలో అతను ప్రధాన పాత్ర పోషిస్తాడని మేము నమ్ముతున్నాం" అని ఆయన అన్నారు.వాషింగ్టన్ సుందర్ ఇటీవలి ఇంగ్లాండ్ పర్యటనలో బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ తన సత్తా చాటారు. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో బ్యాటింగ్‌లో 47 సగటుతో 284 పరుగులు చేశారు. ఇందులో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో సాధించిన అద్భుతమైన సెంచరీ కూడా ఉంది. సుందర్ తన బౌలింగ్‌లో 38.57 సగటుతో 7 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ చూపించిన ఈ అద్భుతమైన ఫామ్‌ను చూసే హ్యాంప్‌షైర్ క్లబ్ కౌంటీ సీజన్ చివరి భాగం కోసం అతన్ని ఎంచుకుంది. షింగ్టన్ సుందర్ రిజర్వ్ స్క్వాడ్‌లో ఉండటం వల్ల ఆయన నిష్క్రమణ భారత జట్టు ఆసియా కప్ ప్రదర్శనపై ఎటువంటి ప్రభావం చూపదు. ప్రధాన జట్టులో సుందర్‌కు ఆడే అవకాశం లభించదు కాబట్టి, ఈ నిర్ణయం భారత జట్టుకు పెద్ద సమస్యగా మారదు. ఈ కౌంటీ మ్యాచ్‌ల ద్వారా సుందర్ తన ఫామ్‌ను కొనసాగించే అవకాశం లభిస్తుంది.

## బంగ్లా చేతిలో హాంకాంగ్ ఓటమి

ఆసియా కప్ లో బంగ్లాదేశ్ శుభారంభం చేసింది. గురువారం అబుధాబిలోని షేక్ జయేద్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై ఏడు వికెట్లతో గెలుపొందింది. అన్ని రంగాల్లో రాణించిన బంగ్లా.. కంఫర్టబుల్ విక్టరీని తన సొంతం చేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 143 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖాత్ ఖాన్ (40 బంతుల్లో 42, 2 ఫోర్లు, 1 సిక్సర్) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ షకీబ్, రిషాద్ హుస్సేన్ లకు తలో రెండు వికెట్లు లభించాయి. అనంతరం టార్గెట్ ను 17.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసి, బంగ్లా ఛేదించింది. లిటన్ దాస్ కెప్టెన్ ఇన్నింగ్స్ (39 బంతుల్లో 59, 6 ఫోర్లు, 1 సిక్సర్)తో సూపర్ ఫిఫ్టీ కొట్టి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అతీఖ్ ఇక్బాల్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫార్మాట్ లో హాంకాంగ్ పై బంగ్లాకిదే తొలి విక్టరీ కావడం విశేషం. ఇక ఈ పరాజయంతో హాంకాంగ్ దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ చేతిలోనూ ఓడిన హాంకాంగ్.. రెండు పరాజయాలతో అట్టడుగున నిలిచింది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప, ఆ జట్టు ఇంటిముఖం పట్టడం ఖాయమే.టాస్ గెలిచి ప్రత్యర్థిని బ్యాటింగ్ కు ఆహ్వానించిన బంగ్లాకు బౌలర్లు చక్కని సహకారం అందించారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ, ప్రత్యర్థిపై పై చేయి సాధించేలా చేశారు. ఈ ఇన్నింగ్స్ లో



ఒక్క ఫిఫ్టీ భాగస్వామ్యం కూడా లేకపోవడం విశేషం. నిజఖత్ తోపాటు ఓపెనర్ జీషాన్ అలీ (30), కెప్టెన్ యాసిమ్ ముర్తుజా (28) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మిగతా వాళ్లు బ్యాట్లు ఎత్తేయడంతో హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. దీంతో ప్రత్యర్థి ముందు కాస్త చిన్న టార్గెట్ నే నిర్దేశించింది. ఇక చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన బంగ్లాకు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే ఓపెనర్లు పర్వేజ్ హుస్సేన్ ఈమన్ (19), తంజిద్ హసన్ (14) వికెట్లను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ గా బరిలోకి దిగిన కెప్టెన్ లిటన్ దాస్ తన సత్తా చాటాడు. తౌహిద్ హృదయ్ (36 బంతుల్లో 35 నాటౌట్, 1 ఫోర్) తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. ఒక ఎండ్ లో తౌహిద్ యాంకర్ రోల్ పోషించగా, దాస్ మాత్రం కాస్త వేగంగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను సునాయసంగా ఎదుర్కొన్న దాస్.. 33 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు. ఈ క్రమంలో మూడో వికెట్ కు 95 పరుగులు జోడించాక, ఆఖర్లో దాస్ ఔటయ్యాడు. ఆ తర్వాత జాకీర్ అలీ తో కలిసి తౌహిద్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. అర్ధ సెంచరీ చేసిన దాస్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తర్వాత మ్యాచ్ లో శనివారం (ఈనెల 13న) శ్రీలంకతో బంగ్లా, సోమవారం (ఈనెల 15న) శ్రీలంకతోనే హాంకాంగ్ తలపడనుంది.

## మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది

### పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదు
### టీమ్ఇండియా దిగ్గజం కపిల్ దేవ్

2025 ఆసియా కప్‌లో భారత్–పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మోస్ట్ అవెయిటెడ్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 14)న రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో అందరి కళ్లీ ఈ పోరుపైనే ఉన్నాయి. టోర్నీ మొత్తంలో ఇదే హై వోల్టేజ్ మ్యాచ్ అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఫైట్ కోసం ఓవైపు ఫ్యాన్స్ వెయిట్ చేస్తుంటే, మరోవైపు ఈ మ్యాచ్‌ను రద్దు చేయాలంటూ



మరికొందరు అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌తో టీమ్ఇండియా క్రికెట్ ఆడవద్దంటూ కొందరు పోస్ట్‌లు షేర్ చేస్తున్నారు. మ్యాచ్‌ను రద్దు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఈ కాంట్రవర్సీపై టీమ్ఇండియా దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు.
షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ జరగనివ్వాలని కపిల్ దేవ్ ఫ్యాన్స్‌ను కోరాడు. పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదని అన్నాడు. మ్యాచ్‌ను రద్దు చేయడం బీసీసీఐ చేతుల్లోనో, పీసీబీ చేతుల్లోనో లేదని చెప్పాడు. ఆ నిర్ణయం తీసుకోవాల్సింది ఇరుదేశాల ప్రభుత్వాలని కపిల్ దేవ్ రీసెంట్‌గా మీడియాతో చిట్‌చాట్‌లో పేర్కొన్నాడు. "ఇది అద్భుతమైన జట్టు. టీమ్ఇండియాకు గుడ్ లక్. మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది. మన టీమ్ ట్రోఫీతో ఇంటికి తిరిగివస్తుందని ఆశిస్తున్నా. ఆటపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. మ్యాచ్ నెగ్గడంపైనే ఫోకస్ ఉంచండి. మీ పని క్రికెట్ ఆడడమే. ఎవరూ కూడా మ్యాచ్ ఆడడాన్ని పెద్ద సమస్యగా మార్చకండి. ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటుంది. ఆటగాళ్లు మీ పని మీరు చేయండి" అని కపిల్ దేవ్ అన్నాడు. కాగా, ఈ మ్యాచ్‌ను ఆపాలని కొందరు ఇటీవల సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. మ్యాచ్ జరగాడానికి కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో తమ పిటిషన్‌ను త్వరగా విచారించాలని పిటిషన్లు విజ్ఞప్తి చేశారు. అయితే దానికి కోర్టు నిరాకరించింది. ఇది క్రికెట్ మ్యాచ్ మాత్రమే. ఇందులో తొందరేం లేదని కోర్టు పేర్కొంది. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్– పాక్ మధ్య రాజకీయ సంబంధాలు మరింత క్షీణించాయి. దీంతో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి టోర్నీలో భారత్– పాక్ మ్యాచ్ ఉ



ండడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. ఈ పోరును బాయ్‌కట్ చేయాలంటూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ద్వైపాక్షిన సిరీస్‌లు తప్పా, మల్టీనేషనల్ టోర్నీల్లో పాక్‌తో ఆడేందుకు భారత ప్రభుత్వ పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత్ మల్టీనేషనల్ టోర్నీల్లోనే పాక్‌తో ఆడుతుంది. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుంది.
కాగా, ఈ టోర్నీలో గడిచిన 16 ఎడిషన్లలో మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్‌ల్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.



## ప్రతిభ ఉన్న ఆటగాడికి ఆత్మవిశ్వాసం ఇవ్వాలి

### అప్పుడే వారిలోని అత్యుత్తమ ప్రదర్శన బయటకు వస్తుంది
### పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్

ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఈ కీలక మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్‌లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యూఏఈతో జరిగిన ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో భారత అద్భుత విజయం సాధించగా.. మ్యాచ్ గెలుపు కంటే ఎక్కవ చర్చకు కారణమైంది అభిషేక్ శర్మ బ్యాటింగ్. ప్రపంచంలోనే నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా ఉన్న అభిషేక్ శర్మ.. ఆ మ్యాచ్‌లో మొదటి బంతిని సిక్సర్‌గా మలిచి సంచలనం సృష్టించాడు. కేవలం 16 బంతుల్లో 30 పరుగులు చేసి ఔటైనప్పటికీ, టీమిండియా 27 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఇప్పుడు పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు భారత్ సిద్ధమవుతోంది. అయితే భారత జట్టు దూకుడు చూసి పాకిస్తాన్‌లో ఇప్పటికే ఆందోళన మొదలైంది.పాకిస్తాన్‌లోని పలు టీవీ షోలలో మాజీ క్రికెటర్లు అభిషేక్ శర్మ బ్యాటింగ్‌పై, టీమిండియా దూకుడుపై జోకులు వేస్తున్నారు. ఒక టీవీ షోలో యాంకర్ ఏకంగా పాకిస్తాన్ ఆటగాళ్లను ఉద్దేశించి "టీమిండియా అంటే భయపడుతున్నారా?" అని ప్రశ్నించారు. మరో షోలో టీమిండియా దూకుడుపై చర్చ జరుగుతుండగా.. అభిషేక్ శర్మ గురించి ప్రస్తావన వచ్చింది. దీనిపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్..అభిషేక్ బ్యాటింగ్‌ను ప్రశంసిస్తూ, అతను ఇంత దూకుడుగా ఎందుకు ఆడుతున్నాడో వివరించారు.షోయబ్ మాలిక్ మాట్లాడుతూ.. " ఒక ఆటగాడికి పూర్తి స్వేచ్ఛ ఇస్తే అతని ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అభిషేక్ శర్మ 16 మ్యాచ్‌లలో 33.43 సగటుతో 533 పరుగులు చేశాడు. అభిషేక్ స్ట్రైక్ రేట్ 193.84. ఇది ఎలా సాధ్యమైంది? మన ఆటగాళ్లు ఇలా ఆడలేరని కాదు. వారు కూడా దూకుడుగా ఆడగలరు. కానీ ప్రతిభ ఉన్న ఆటగాడికి ఆత్మవిశ్వాసం ఇవ్వాలి. అప్పుడే వారిలోని అత్యుత్తమ ప్రదర్శన బయటకు వస్తుంది. రెండు మ్యాచ్‌ల తర్వాత మూడో మ్యాచ్‌లో ఉంటాడో లేదో తెలియని పరిస్థితిలో ఉంటే.. అతడి నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఎలా ఆశించగలం?" అని ప్రశ్నించారు."మన వ్యవస్థ మన యువ ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శనను రాబట్టడం లేదు. పాత ఆటగాళ్ల విషయంలోనూ ఇదే జరుగుతోంది. కొన్నిసార్లు ఎలాంటి కారణం లేకుండా వారిని సిరీస్‌ల నుంచి తొలగిస్తారు. యువకులకు కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుంది. మీలో ఎంత ప్రతిభ ఉన్నా, మీ మానసిక స్థితి 'నన్ను జట్టు నుంచి తీసేస్తారేమో' అని ఆలోచిస్తుంటే, మీరు ఎప్పుడూ అత్యుత్తమంగా ఆడలేరు. మన వ్యవస్థలో చాలా మార్పులు రావాలి" అని షోయబ్ మాలిక్ సూచించారు.

## షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు



భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కి ముందు పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఈ నెల 14న అంటే ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో ఓ టీవీ షోలో పాల్గొన్న అఫ్రిదీ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కొంతమంది టీమిండియా క్రికెటర్లు తాము భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాటపడుతున్నారని అన్నాడు. అలాగే పాకిస్థాన్‌తో భారత్ క్రికెటర్ ఆడేందుకు వేదికలు, టోర్నమెంట్లు అంటూ భారత్ సాకులు చెబుతోందని విమర్శించారు. ఇలా ద్వంద్వ వైఖరి అవలంభించడం సరికాదని అన్నాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడొద్దనే డిమాండ్ వ్యక్తం అయినప్పటికీ.. బీసీసీఐ పాక్‌తో మ్యాచ్‌కు ఓకే చెప్పింది. కానీ, అంతకంటే ముందు రిటైర్డ్ ఆటగాళ్లు పాల్గొన్న లెజెండ్స్ టోర్నీలో మాత్రం భారత మాజీ క్రికెటర్లు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించారు. లీగ్ దశలో ఒక మ్యాచ్‌లో, అలాగే సెమీ ఫైనల్ మ్యాచను పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉండగా.. యువరాజ్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా తమకు దేశం ముఖ్యం అంటూ పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. దీనిపై ఆ టోర్నీలో పాక్ కెప్టెన్‌గా వ్యవహరించిన అఫ్రిదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు ఆడని వాళ్లు, ఇప్పుడు ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో ఎలా ఆడతారంటూ ప్రశ్నించాడు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని, పూర్తిగా పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటమే మానుకోవాలని కూడా అన్నాడు.

## మ్యాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు

క్రికెట్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీసుల్లో యాషెస్ ఒకటి. ఆస్ట్రేలియా– ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టు మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి ఉంటుంది. ఇందులో సెంచరీ చేసినా, ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ల పేరు మార్మోగిపోతుంది. అయితే ఈ నవంబర్ 21న యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ హాట్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. రీసెంట్‌గా ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హేడెన్ ఇంగ్లాడ్



జట్టులోని ఓ బ్యాటర్ సెంచరీ చేయకపోతే, తాను 'నగ్నంగా నడుస్తా' అని అన్నాడు. ఈ స్టేట్‌మెంట్ వైరల్ గా మారింది. దీంతో అతడిని సెంచరీ చేయాలంటూ హేడెన్ కుమార్తె గ్రేస్ హేడెన్ సదరు బ్యాటర్‌కు విజ్ఞప్తి చేసింది. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ తెందూల్కర్ (15,921 పరుగులు) తర్వాత రెండో స్థానంలో రూట్ ఉన్నాడు. ప్రస్తుతం రూట్ 13543 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో బ్యాటర్ గా కొనసాగుతున్నాడు. అతడు తొలి స్థానంలోకి వెళ్లాలంటే కావల్సింది ఇంకా 2,400 పరుగులే. ఈ క్రమంలో రానున్న యాషెస్ రూట్‌లో అత్యంత కీలకం కానుంది. అయితే ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్‌లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క సెంచరీ లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ సవాల్ విసిరాడు. ఒకవేళ యాషెస్‌లో రూట్ ఒక్క సెంచరీ కూడా చేయకపోతే నేను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానం చుట్టూ నగ్నంగా నడుస్తా" అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. అయితే హేడెన్ స్టేట్‌మెంట్ తెగ వైరల్ అయ్యింది. దీంతో అతడి కుమార్తె ఈ పోస్ట్‌కు స్పందించింది. ఈ సందర్భంగా రూట్‌కు ఓ రిక్వెస్ట్ చేసింది. 'ప్లీజ్ రూట్. ఒక్క సెంచరీ అయినా బాదు' అని కామెంట్ సెక్షన్ లో కామెంట్ రాసుకొచ్చింది. తండ్రి అలా బోల్డ్ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో, ప్రత్యర్థి జట్టు బ్యాటర్‌ను కూడా సెంచరీ కొట్టమనే పరిస్థితి గ్రేస్‌కు వచ్చింది.

# 2025 ఏడాదిలో మరింత వినోదాన్ని, అనుభూతిని ఇచ్చేందుకు అద్భుతమైన కంటెంట్‌లతో రెడీగా ఉన్న సోనీ లివ్

2025లో సోనీ లివ్ ఒరిజినల్స్, బ్లాక్‌బస్టర్ అన్‌స్క్రిప్ట్‌డ్ షోలు, అతిపెద్ద క్రీడా కార్యక్రమాలతో అందరినీ అలరించేందుకు సిద్ధంగా ఉంది. ఉత్తేజకరమైన రాజకీయ నాటకాలు, అడ్రినల్ రష్ కలిగించే థ్రిల్లర్లు, హృదయాన్ని హత్తుకునేలా కుటుంబ గాథలు ఇలా ప్రతీ ఒక్క ప్రేక్షకుడిని కట్టి పడేసేందుకు రకరకాల ప్రాజెక్టులతో సోనీ లివ్ రెడీగా ఉంది. ఇక క్రీడల విషయానికి వస్తే సోనీ లివ్ ప్రపంచంలోని గొప్ప టోర్నమెంట్‌లను నేరుగా మీ తెరపైకి తీసుకురానుంది.

హిందీలో రాబోతోన్న సిరీస్‌లు ఇవే..

★ రియల్ కాశ్మీర్ ఫుట్‌బాల్ క్లబ్ అనే ఓ సిరీస్ రాబోతోంది. యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. జయ ఎంటర్‌టైన్‌మెంట్, ఓషన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సిరీస్‌ను నిర్మించారు. షోరన్నర్‌గా మహేష్ మతాయ్ వ్యవహరించారు. కాశ్మీర్‌లో మొట్టమొదటి ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ క్లబ్‌ను నిర్మించిన ఇద్దరు వ్యక్తుల అద్భుతమైన కథతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. మానవ్ కౌల్, మహమ్మద్ జీషన్ అయ్యూబ్ ప్రధాన పాత్రల్లో నటించారు.

★ డైనస్టీ – మోహ్ నిష్ఠ సత్తా అనే సిరీస్‌ను సాహిల్ సంఘ్ తెరకెక్కించాడు. ముంబై వాలాస్ బ్యానర్ మీద నందన్ సింగ్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఈ సిరీస్‌లో రవీనా టాండన్ రోనిత్ రాయ్, ప్రకాష్ బెలావాడి, తలత్ అజీజ్, జైన్ షా, గుర్ఫతే పిర్జాదా వంటి వారు నటించారు.

★ స్కామ్ 2010: ది సుబ్రతా రాయ్ సాగాని హన్సల్ మెహతా తెరకెక్కించారు. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ఈ సిరీస్‌ను నిర్మించింది. ఈ సిరీస్‌కు షోరన్నర్‌గా హన్సల్ మెహతా వ్యవహరించారు. భారతదేశంలో అత్యంత చర్చనీయాంశమైన ఫ్రాంచైజీలో తదుపరి అధ్యాయం, దేశంలోని అత్యంత వివాదాస్పద వ్యాపార కథలలో ఒకదానిగా ఈ సిరీస్ మళ్లీ తిరిగి వస్తోంది.

★ సమ్మర్ ఆఫ్ 76 సిరీస్‌ను సుధీర్ మిశ్రా తెరకెక్కించారు. స్టూడియో నెక్స్ట్ & సినీ రాస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌ఖుల మీద ఈ సిరీస్‌ను నిర్మించారు. షోరన్నర్‌గా సుధీర్ మిశ్రా వ్యవహరించారు. ఇండిపెండెన్స్ తరువాతి అత్యవసర పరిస్థితి నేపథ్యంలో సాగే ఈ నాటకంలో విశాల్ వశిష్ఠ, ఇషా తల్వార్ నటించారు.

★ మహారాణి 4 కూడా రెడీగా ఉంది. ఈ సిరీస్‌ను పునీత్ ప్రకాష్ తెరకెక్కించారు. కాంగ్రా టాకీస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ నిర్మించిన ఈ సిరీస్‌కు షోరన్నర్ సుభాష్ కపూర్. శ్వేతా బసు ప్రసాద్, అమిత్ సియాల్, వినీత్ కుమార్, కని కుస్రుతి వంటి వారితో కలిసి హుమా ఖురేషి ఈ ఉత్కంఠభరితమైన రాజకీయ గాథలో రాణి భారతిగా తిరిగి వస్తున్నారు.

★ సివిల్ లైన్స్ అనే సిరీస్‌ను నిపున్ ధర్మాధికారి తెరకెక్కించారు. రోజ్ ఆడియో విజువల్స్ బ్యానర్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఈ సిరీస్ క్రియేటర్‌గా దుర్గేష్ సింగ్ వ్యవహరిస్తున్నారు. వరుణ్ శర్మ, శివానీ రఘువంశీ, అనురాగ్ కశ్యప్, రేణుకా షహానే, యశ్పాల్ శర్మ నటించిన ఆధునిక ప్రేమకథ త్వరలోనే అందరి ముందుకు రానుంది.




★ ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్ 2 అనే సిరీస్‌ను డొమినిక్ లాపియర్ & లారీ కాలిన్స్ పుస్తకం ఆధారంగా స్టూడియో నెక్స్ట్ నిర్మించింది. షోరన్నర్‌గా నిఖిల్ అద్వానీ వ్యవహరిస్తున్నారు.

★ గుల్లక్ 5 సిరీస్‌ను ది వైరల్ ఫీవర్ ప్రొడక్షన్ హౌస్ నిర్మించింది. షోరన్నర్‌గా శ్రేయాన్ష్ పాండే వ్యవహరిస్తున్నారు. ప్రియమైన మిశ్రా కుటుంబం హాస్యం, ఎమోషన్స్ పంచేందుకు మరొక సీజన్‌తో తిరిగి వస్తుంది.

★ ఉందేఖి 4 అనే సిరీస్‌ను అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. ఆశిష్ ఆర్ శుక్లా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు.నేరం, అధికార పోరాటాలతో నిర్మించిన క్రైమ్ థ్రిల్లర్ మళ్లీ తిరిగి వస్తుంది.

★ 13th – Some Lessons Aren't Taught in Classrooms అనే సిరీస్‌ను నిషిల్ శేత్ తెరకెక్కించారు. షోరన్నర్ & నిర్మాతగా అభిషేక్ ధంధారియా వ్యవహరిస్తున్నారు. రైటర్, క్రియేటర్‌గా సమీర్ మిశ్రా పని చేశారు. గగన్ దేవ్ రియార్, పరేష్ పహుజా, గిరిజా ఓక్ నటించిన ఈ సిరీస్ త్వరలోనే రానుంది.

బెంగాలీ ఒరిజినల్స్

జాజ్ సిటీ సిరీస్‌కు షో రన్నర్, దర్శకుడిగా సౌమిక్ సేన్ వ్యవహరించగా.. చెర్రీపిక్స్ బ్యానర్ నిర్మించింది. 1970–71 లిబరేషన్ వార్ సమయంలో జాజ్ క్లబ్ చుట్టూ జరిగే పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కించారు. ఇందులో అరిఫిన్ షువూ, సౌరసేని మైత్రా నటించారు.

మరాఠీ ఒరిజినల్స్

★ మాన్వత్ మర్డర్స్ 2 సిరీస్‌ను AGPPL నిర్మించింది. ఈ సిరీస్‌కు దర్శకుడిగా ఆశిష్ బెండే పని చేశారు.

తమిళ ఒరిజినల్స్

★ ది మద్రాస్ మిస్టరీ – ఫాల్ ఆఫ్ ఎ సూపర్ స్టార్ సిరీస్‌కు షోరన్నర్: విజయ్. సూర్య ప్రతాప్ దర్శకుడిగా పని చేశారు. డి స్టూడియోస్ ఈ సిరీస్‌ను నిర్మించింది. 1940ల స్కాండల్–డ్రైవెన్ పీరియడ్ థ్రిల్లర్‌గా రాబోతోన్న ఈ సిరీస్‌లో నజ్రియా నజీమ్, నట్టి, శాంతను భాగ్యరాజ్, నాజర్, వై.జి.మహేంద్రన్ నటించారు.

★ సేతురాజన్ IPS సిరీస్‌ను రఫిక్ ఇస్మాయిల్ డైరెక్ట్ చేయగా.. టర్మరిక్ మీడియా నిర్మించింది. రాజకీయ హత్య కేసును పరిష్కరించే పోలీసుగా ప్రభుదేవా ఓటీటీలోకి అరంగేట్రం చేయబోతోన్నారు.

★ కుట్రమ్ పురింధవన్ – ది గిల్టీ వన్ సిరీస్‌కు డైరెక్టర్‌గా సెల్వమణి, ఆక్వాబుల్స్/హ్యాపీ యునికార్న్ నిర్మాతలు వ్యవహరించారు. పశుపతి, విదార్థ్, లక్ష్మీప్రియ చంద్రమౌళి నటించిన క్రైమ్ థ్రిల్లర్ త్వరలోనే రానుంది.

★ తీవినై పొట్రు సిరీస్‌కు సతీష్ రాజా ధర్మర్ దర్శకత్వం వహించగా.. యాజి ఫిలింస్ నిర్మించింది. ఈ సిరీస్‌లో సత్యరాజ్, ఐశ్వర్య లక్ష్మి , కలైయరసన్, భాగ్యరాజ్, విదార్థ్, శ్రీవద, శృతి హరిహరన్ నటించారు.

★ ఫ్రీ లవ్ సిరీస్‌కు అబ్బాస్ అహ్మద్ దర్శకత్వం వహించగా.. ఎస్కేప్ ఆర్టిస్ట్స్ మోషన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించింది. మిర్నాళిని రవి, టీజయ్ అరుణాసలం, రోషన్ రహూఫ్‌లు ఈ సిరీస్‌లో నటించారు.

మలయాళ ఒరిజినల్స్

★ బ్లైండ్‌ఫోల్డ్, అండర్ ట్రయల్ డ్రామాని అంజరుల్లా డైరెక్ట్ చేశారు. ఆఫ్‌సైడ్ స్టూడియోస్ ఈ సిరీస్‌ను నిర్మించింది. అర్జున్ రాధాకృష్ణన్, లిజోమోల్, లుక్మాన్ అవరన్, అనురాగ్ అరోరా, మునీష్ శర్మ ఇందులో నటించారు

★ ఐస్ సిరీస్‌ను మను అశోకన్ తెరకెక్కించారు. డ్రీమ్‌క్యాచర్స్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ సిరీస్‌లో నిఖిలా విమల్, దేవ్ మోహన్, కని కస్రుతి, సానియా అయ్యప్పన్ నటించారు.

★ అన్‌ఫెయిర్ సిరీస్‌ను పి.ఆర్. అరుణ్ తెరకెక్కించగారు. థియేటర్ ఆఫ్ డ్రీమ్స్ నిర్మించిన ఈ డ్రామాలో గాయత్రీ శంకర్, అనార్కలి మరక్కర్, మీనాక్షి జయన్, రియా జితు, హరీష్ ఉత్తమన్, ఆదిల్ ఇబ్రహీం నటించారు.

తెలుగు ఒరిజినల్స్

★ బ్లాక్ & వైట్ సిరీస్‌ను ప్రవీణ్ సత్తారు తెరకెక్కించగా.. నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. జగపతి బాబు, ఆమని, వర్షా బొల్లమ్మ నటించిన హై–స్టాక్స్ డ్రామా త్వరలోనే రానుంది.

★ బృందా 2 సిరీస్‌ను సూర్య వంగల డైరెక్టర్, షోరన్నర్‌గా వ్యవహరించారు. రవీంద్ర విజయ్, త్రిష కృష్ణన్ కలిసి చేసిన ఈ డ్రామా త్వరలోనే రానుంది.

రియాల్టీ షోలు

★ మిలియన్ డాలర్ లిస్టింగ్ ఇండియా 2 షోని బనిజయ్ ఆసియా నిర్మించింది. హై–స్టేక్స్ రియల్ ఎస్టేట్ ఒప్పందాలు, నియమాలను ఉల్లంఘించే బ్రోకర్ల నేపథ్యంలో సాగుతుంది.

★ మాస్టర్ చెఫ్ ఇండియాను ఎండెమోల్ షైన్ ఇండియా నిర్మించింది. వంటల ప్రోగ్రాం మళ్లీ తిరిగి రానుంది.

★ షార్క్ ట్యాంక్ ఇండియా 5ని స్టూడియో నెక్స్ట్ నిర్మించింది. బోల్డ్ కొత్త పిచ్‌లతో భారతదేశపు అతిపెద్ద వ్యాపార రియాలిటీ షోగా మారనుంది.

Sony LIVలో స్పోర్ట్స్
Sony LIVలో ప్రత్యక్ష ప్రసారం కోసం ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ యాక్షన్ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి:

★ ఆసియా కప్ 2025
★ UEFA ఛాంపియన్స్ లీగ్ & UEFA యూరోపా లీగ్
★ ఆస్ట్రేలియన్ ఓపెన్ – గ్రాండ్ స్లామ్ టెన్నిస్
★ UFC – అంతిమ పోరాట చర్య.
★ ఇంగ్లాండ్ న్యూజిలాండ్ పర్యటన – విదేశాలలో క్లాసిక్ క్రికెట్ యుద్ధాలు.
★ న్యూజిలాండ్‌లో భారత పర్యటన – హై–వోల్టేజ్ క్రికెట్ పోటీ తిరిగి వస్తుంది.



## దుల్కర్ సల్మాన్, రవి నేలకుడిటి, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ పాన్ ఇండియా ఫిల్మ్ #DQ41, #SLV10 హీరోయిన్ గా పూజా హెగ్డే

వర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ 41వ చిత్రం #DQ41 ప్రస్తుతం ప్రొడక్షన్ ప్రారంభ దశలో ఉంది. ఈ చిత్రంతో రవి నేలకుడిటి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. SLV సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇది వారి నిర్మాణంలో వస్తున్న 10వ చిత్రం. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. గ్రేట్ హ్యూమన్ డ్రామాతో ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రం ఎమోషనల్ గా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుంది. దుల్కర్ సల్మాన్ సరసన హీరోయిన్ గా మెస్మరైజింగ్ బ్యూటీ పూజా హెగ్డేను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, పూజ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు చూపించే స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో పూజ స్కూటీ నడుపుతూ, దుల్కర్ వెనుక కూర్చుని, వారి మ్యాజికల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసే సన్నివేశం ఆకట్టుకుంది. ఈ చిత్రం దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే ఫస్ట్ కొలాబరేషన్ ని సూచిస్తుంది. దర్శకుడు రవి నెలకుడిటి ఒక హార్ట్ వార్మింగ్మ యూనిక్ ప్రేమకథను రెడీ చేశారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అనయ్ ఓం గోస్వామి డీవోపీ, జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. గ్రాండ్ పాన్–ఇండియా మూవీ గా రెడీ అవుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో థియేటర్లలోకి రానుంది.

## సోషల్ మీడియాకు దూరంగా అనుష్క

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు– ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు– తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషరీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు.

# విజువల్ ఎఫెక్ట్స్ పెద్ద అసెట్
## కొత్తదనంతో వచ్చిన మిరాయ్

హను–మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ సజ్జా 'మిరాయ్'తో సూపర్ యోధాగా యాక్షన్ హంగామా చూపించేందుకు సిద్ధమయ్యాడు. 'ఈగల్' తర్వాత కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించడం టీజర్, –ట్రైలర్లు అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టు–కోవడం.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి.సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్నుపడుతుంది. అతను తనకున్న తంత్ర శక్తులతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఎనిమిది మహిమాన్విత గ్రంథాల్ని.. దానికి రక్షణగా ఉన్న యోధుల్ని తుద ముట్టించి హస్తగతం చేసుకుంటాడు. అయితే అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? మహావీర్ లామా నుంచి ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును తప్పించేందుకు అతనేం చేశాడు? ఇందుకు అతనికి రాముడు సృష్టించిన మిరాయ్ అస్త్రం ఎందుకు అవసరమైంది? చివరికి యుద్ధంలో ఎవరు గెలిచారు? అన్న అంశాలే కథగా చిత్రం తెరకెక్కింది. తొమ్మిది మహిమాన్విత గ్రంథాల సాయంతో అమరత్వాన్ని పొంది, తాను కోరుకున్నట్లు–గా సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనుకునే ఓ దుష్టశక్తికి.. ఆ వినాశాన్ని అడ్డుకునేందుకు దైవ సంకల్పంతో పుట్టిన ఓ సామాన్య మానవుడికి మధ్య జరిగిన సంగ్రామమే క్లుప్తంగా




ఈ చిత్ర కథాంశం. కథను త్రేతాయుగంలోని శ్రీరాముడి నేపథ్యంతో ముడిపెట్టిన తీరు.. ఆయన కోదండాన్ని మిరాయ్ అస్త్రంలా సినిమాలో వినియోగించుకున్న విధానం.. ఈ మొత్తాన్ని తల్లి సెంటిమెంట్‌తో ముడివేసిన తీరు.. ఇలా అన్నీ ఇటు పిల్లల్ని అటు పెద్దల్ని థ్రిల్ చేసేలా ఉంటాయి.

ఓ కొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయి.టైటిల్ కార్డ్స్‌తోనే ప్రభాస్ వాయిస్‌తో కళింగ యుద్ధ నేపథ్యాన్ని.. తొమ్మిది గ్రంథాలకి ఉన్న విశిష్ఠతను, శక్తిని పరిచయం చేసిన తీరు ప్రేక్షకులకు ఓ సర్‌ప్రైజ్ ఎలిమెంట్. దీంతో కథ మొదలైన దగ్గరి నుంచే ప్రేక్షకుడు దానితో కలిసి ప్రయాణం చేయడం ప్రారంభిస్తాడు. ఆ తర్వాత ఒకవైపు అంబిక.. మరోవైపు మహావీర్ లామా పాత్రల్ని తెరపైకి తెచ్చి.. వాళ్ల లక్ష్యాల్ని.. వారివల్ల కథలో సంఘర్షణ ఎలా పుట్టనుందన్నది రుచి చూపించారు. ఇక లామా నుంచి ఎదురు కానున్న ముప్పు అడ్డుకునేందుకు అంబిక బిడ్డను వెతికి తీసుకొచ్చేందుకు కథానాయిక సిద్ధమవ్వడం.. ఈ క్రమంలో చార్మినార్ కుర్రాడిగా హీరో తెరకు పరిచయమైన తీరు.. ఈ మధ్యలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ అలరిస్తాయి. హీరో ఎప్పుడైతే తన జన్మ రహస్యాన్ని.. తల్లి సంకల్పాన్ని తెలుసుకుని మిరాయ్ అస్త్రాన్ని సాధించేందుకు ప్రయాణం ప్రారంభిస్తాడో అక్కడి నుంచే కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈ క్రమంలో కళ్లు చెదిరేలా సంపాతి ఎపిసోడ్‌తో విరామ సన్నివేశాల్ని తీర్చిదిద్దుకున్న విధానం ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తుంది.మిరాయ్ వేద చేతికి వచ్చాక అతను యోధాగా ఎలా మారాడు.. తల్లి జాడను వెతుక్కుంటూ వెళ్లిన ప్రయాణంలో అతను తెలుసుకున్న నిజమేంటి? ఆమె తొమ్మిదో గ్రంథాన్ని దాచి పెట్టిన ప్రాంతాన్ని అతనెలా కనిపెట్టాడు? అక్కడికి ఎలా చేరుకున్నాడు? ఆ గ్రంథం కోసం మహావీర్ లామాకు వేదకు మధ్య ఎలాంటి పోరు సాగిందన్నది ద్వితీయార్థానికి కీలకం. వీటిలో వేద మిరాయ్ శక్తిని అర్థం చేసుకుని.. దాన్ని తన అస్త్రంగా చేసుకుని యోధగా మారడం.. ఈ క్రమంలో దాని సాయంతో మహావీర్ లామా గ్యాంగ్‌ను చితక్కొటడం థియేటర్లో ప్రేక్షకులకు మంచి కిక్ ఇస్తుంది. మహావీర్ లామాగా మనోజ్ విలనిజం.. తన లుక్, స్క్రీన్ ప్రజెన్స్ చక్కగా కుదిరాయి. అయితే ఆ పాత్ర గతాన్ని ఇంకాస్త శక్తిమంతంగా తీర్చిదిద్దాల్సింది. హీరో తల్లిగా అంబిక పాత్రలో శ్రియ ఆకట్టుకుంటుంది. కథలో ఎంతో ప్రాధాన్యమున్న పాత్ర ఆమెది. జగపతిబాబు, జయరామ్ పాత్రల పరిధి చిన్నదే అయినా కథలో ప్రాముఖ్యత ఉంది. రితికా హీరోకి దారి చూపే పాత్రగా కనిపించింది.



## "మిరాయ్" సినిమాలో మంచు మనోజ్ పర్ ఫార్మెన్స్ కు ప్రేక్షకులు ఫిదా, బ్లాక్ స్వార్డ్ క్యారెక్టర్ లో ఆకట్టుకుంటున్న రాకింగ్ స్టార్

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ఎలాంటి కమ్ బ్యాక్ మూవీ కోసం ఇన్నాళ్లూ వేచి చూశాడో అది "మిరాయ్" రూపంలో దక్కింది. ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చిన ఈ చిత్రంలో బ్లాక్ స్వార్డ్ గా మంచు మనోజ్ పర్ ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మనోజ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎలక్ట్రిఫైయింగ్ యాక్షన్ స్టంట్స్ "మిరాయ్" సినిమాకు హైలైట్ గా నిలుస్తున్నాయి. ఇన్నాళ్లూ మనోజ్ లాంటి యాక్టర్ ను స్క్రీన్ మీద మిస్ అయ్యామంటూ ప్రేక్షకులు సోషల్ మీడియా పోస్ట్ లు చేస్తున్నారు. అద్భుతమైన పర్ ఫార్మర్ దొరికితే విలన్ క్యారెక్టర్స్ హీరోను కూడా డామినేట్ చేస్తాయనేందుకు మనోజ్ చేసిన బ్లాక్ స్వార్డ్ ఎగ్జాంపుల్ అంటూ నెటిజన్స్ ప్రశంసిస్తున్నారు.

మనోజ్ ప్రతి సీన్ లో కనబర్చిన ఇంటెన్స్ పర్ ఫార్మెన్స్, ఎమోషన్, డైలాగ్ డెలివరీకి ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. సినిమా చూస్తున్నంత సేపూ మనోజ్ బ్లాక్ స్వార్డ్ క్యారెక్టర్ తో ట్రావెల్ చేశామని, ఆయన చేసిన ప్రతి సీన్ ను రియల్ గా ఫీల్ అయ్యామని, వన్ మ్యాన్ షో లా మంచు మనోజ్ పర్ ఫార్మెన్స్ ఉందని నెట్టింట అప్రిషియేషన్స్ వస్తున్నాయి. తన కెరీర్ కు ఒక టర్న్ లా మారుతుందని మనోజ్ భావించిన "మిరాయ్" ఆయన ఆశించిన సక్సెస్ ను, ఫేమ్ ను తీసుకొస్తోంది.

## రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా




సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ– మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది. ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ–. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756

# ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటా
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- పెద్దల భూములను కాపాడడం కోసం చిన్న, సన్న కారు రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుంది
- భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి
- ఆర్డీవో కార్యాలయం ముందు ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ధర్నా,జాతీయ రహదారిపై రాస్తారోకో, కాసేపు ఉద్రిక్తత నెలకొనడంతో, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన స్థానిక పోలీసులు









**చౌటుప్పల్ సెప్టెంబర్ 12 (సాక్ష్యం )** ప్రాజెక్టుల పేరుతో పేదవాళ్ల భూములు ప్రభుత్వాలు తీసుకుంటున్నాయని, భూములకు బదులు వారికి ప్రభుత్వం భూములు ఇవ్వాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొని భూ నిర్వాసితుల ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుండి భూములనే నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులకు ట్రిబుల్ ఆర్ వల్ల పూర్తిగా నష్టం జరుగుతుందని అన్నారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతులకు అన్యాయం జరగకుండా భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేదా ఆ భూమికి మార్కెట్ ధర చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక బడా దివిస్ పరిశ్రమ వల్ల అలైన్మెంట్ ను మార్చి రైతుల పొట్ట కొట్టడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు ఎంత ఇచ్చిన అది తక్కువనే అవుతుందని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వారికి న్యాయం జరిగేంత వరకు వారితో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ట్రిబుల్ ఆర్ లో భాగంగా దక్షిణ బాగానా అలైన్మెంట్ మార్చి, ఉత్తరభాగాన అలైన్మెంట్ మార్చకపోవడంలో ఆంతర్యం ఏముందని ప్రశ్నించారు. దివీస్ పరిశ్రమ యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకొని రైతులను రోడ్డు మీదకు లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ట్రిబుల్ ఆర్ బాధితులకు హామీ ఇచ్చిన మునుగోడు శాసనసభ్యులు, నల్లగొండ జిల్లా మంత్రికి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ఎద్దేవ చేశారు. మునుగోడు శాసనసభ్యుడికి రైతుల గోస కన్న అతని మంత్రి పదవి మీదనే ద్యాస ఉందని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే పగలు ప్రభుత్వాన్ని తిడుతుండు.రాత్రి మంత్రి పదవి కోసం ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకుంటున్నారని, రైతులకు ఇచ్చిన మాట కోసం ముఖ్యమంత్రి కాళ్లు మాత్రం పట్టుకోవడం లేదని విమర్శించారు. రైతులను మోసం చేస్తే ఎవరికైనా పుట్టగతులు ఉండయని పేర్కొన్నారు. భీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని, ట్రిబుల్ ఆర్ భూనిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటానని, అలైన్మెంట్ మార్చే అంతవరకు వారితో పాటు పోరాటంలో పాల్గొంటానని తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. పెద్దల భూములను కాపాడడం కోసం చిన్న, సన్న కారు రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్నదని పేర్కొన్నారు. ఉత్తర, దక్షిణ భాగాలకు ఒకటే అలైన్మెంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. భూ సేకరణ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉందని,నిజంగా రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే, అలైన్మెంట్ మార్చి రైతులకు సరైన మార్కెట్ ధర ఇపిస్తే కాంగ్రెస్ నాయకులకు తానే పాలాభిషేకం చేస్తానని అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి, లేదా భూమికి సరైన ధర చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు బిజెపి రాష్ట్ర నాయకత్వం రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఓ ఆర్ ఆర్ కి సంబంధించి భూమిని ఎలా తీసుకున్నారో, ట్రిబుల్ ఆర్ లో కూడా రైతులకు పూర్తిగా న్యాయం చేసి వారి వద్ద నుండి భూములను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమిని ప్లాట్లకు బదులు ప్లాట్లు లేదా ప్రస్తుత మార్కెట్ ధర ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆర్డిఓ శేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఆర్డిఓ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై ర్యాలీగా వెళ్లి రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై కాస్త ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు నిర్వాసితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ధర్నా కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిజెపి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కైరం కొండ అశోక్, గిర్కాటి నిరంజన్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, అధిక సంఖ్యలో ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## భారతనాట్యంలో 15 మందికి ప్రపంచ రికార్డుల సర్టిఫికెట్స్ అందజేసిన నాట్యగురు తిరుపతి స్వామి



**కోదాడ సెప్టెంబర్ 12 (సాక్ష్యం )** కాశి విశ్వేశురుడుకి రావణాకృత శివతాండవం భారతనాట్య నృత్యప్రదర్శనకు 15 మంది నాట్య విద్యార్థులు ప్రపంచ రికార్డులు సాదించినారు. శుక్రవారం నాట్య గురు తిరుపతి స్వామి శ్రీ తన్వీ నటరాజ్ డ్యాన్స్ స్కూల్ లో విద్యార్థుల కు సర్టిఫికెట్స్ అందజేశారు. ఇన్ని ప్రపంచ రికార్డులు ఇంతమంది విద్యార్థులు సాధించడం ఇదే మొదటి సారి అని ఇది మన పట్టణానికి ఎంతో గర్వ కారణం అని తల్లి తండ్రులు వారి ఆనందాన్ని తెలియజేస్తూ భరతనాట్యంలో ఇన్ని ప్రపంచ రికార్డులు సాధించే విధంగా తమ పిల్లలను తయారుచేసిన నాట్య గురు తిరుపతి స్వామి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాట్య విద్యార్థులు. శ్రీ ఆధ్య. నాగనిత్యశ్రీ. యువానషా. తపస్య. ద్యుతి. హాసిని. డా.శిరీష. సాన్విక. శ్లోక. కుసుమశ్రీ. శ్రేష్ఠ. లౌక్య. జెనిలా. సాన్వికరావు. హృతిక ప్రపంచ రికార్డులు సాధించారు.

## అంతర్జాతీయ స్థాయిలోఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటిన సీతారాం ఏచూరి: సిపిఎం నాయకులు



**చిట్యాల సెప్టెంబర్ 12(సాక్ష్యం)** జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటి చెప్పిన కా, సీతారాం ఏచూరి జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు జరిపిన కా, సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ కు వారు హాజరై మాట్లాడారు.విద్యార్థి దశ నుంచి అంచెలంచెలుగా ఎదిగి అఖిల భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) కార్యదర్శి గా అనేక ప్రజా ఉద్యమాలు నడిపారని అన్నారు.రాజ్యసభ సభ్యులుగా ఉండటమే కాకుండా ఉత్తమ పార్లమెంటేరియన్ గా అవార్డు పొందారని కొనియాడారు.ముందుగా సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య, మాదరబోయిన వెంకన్న,అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, పాలమాకుల అర్జున్, రుద్రారపు పార్వతమ్మ,వివిధ ప్రజా సంఘాల నాయకులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, బండారు జనార్ధన్,గోకుల వెంకట్ రెడ్డి,చిర్రబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై ప్రజలకు అవగాహన



**చిట్యాల సెప్టెంబర్ 12(సాక్ష్యం)**బీ చిట్యాల మండలం బొంగోని చెరువు గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి సందర్శిస్తూ ఓటర్ల జాబితా పరిశీలనను లోపాలను గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి పాల్గొని రాహుల్ గాంధీ సందేశాన్ని గుర్తు చేస్తూ ఓటు చోరీ అంటే ప్రజాస్వామ్య దోపిడి ప్రజల స్వరాన్ని దొంగిలించడం ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు బిజెపి బిఆర్ఎస్ వంటి ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నకరికల్లు నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, జాల మణికంఠ,కందటి మహేందర్ రెడ్డి,అంశాల శ్రవణ్ కుమార్,చందు యాదవ్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం

### కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా



**కోదాడ సెప్టెంబర్ 12 (సాక్ష్యం)** రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ముందు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన రైతులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు, రామారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర చారి, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడకు ఎక్కువ శాతం యూరియా వచ్చే విధంగా కృషి చేయాలి

### అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి



**కోదాడ సెప్టెంబర్ 12 (సాక్ష్యం)** కోదాడ నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వరి పంట పండిస్తున్నందున యూరియా ఎక్కువగా సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అఖిలపక్ష నాయకులు వ్యవసాయ అధికారులును కోరారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లుతో సమావేశమై యూరియా కొరత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సమావేశమై చర్చించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంతమంది నాయకులు యూరియాను డైవర్ట్ చేసి అక్రమ పద్ధతిలో తరలించుకుపోతున్నారని సూర్యాపేట జిల్లాకు తక్కువగా యూరియా సరఫరా అవుతున్నదని జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని అందరికీ సమానంగా పంపిణీ అయ్యే విధంగా చూడాలని కోరారు. డీలర్లు కూడా లాభా పేక్ష లేకుండా ప్రస్తుత తరుణంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి, ఏవో రజని, అఖిలపక్ష నాయకులు వరప్రసాద్ రెడ్డి, కనగాల నారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెల్లువోలు చిట్టిబాబు, రాధాకృష్ణ డీలర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.